VISALAANDHRA VIJAYAWADA—Phone No. 376

రిజిష్టర్డు నెం. 6097. 4 పేజీలు : ఒక అణా

ఆదివారం సంచికలో....

* భారత దేశంలో అమెరికన్ గూఢ చారుల వల.
* దాలరు మార్కు పత్రికా స్వాతంత్ర్యం (వ్యంగ్య రచన)
* ఐక్య ప్రజా ప్రభుత్వం కోసం జర్మన్ ప్రజల పోరాటం
* హైద్రాబాద్‌లో పోలీసు బలగాల పెరుగుదల.
* నిత్య నూతనం (వ్యంగ్య రచన)
* దేశీయ సబ్సిడీలపై పన్ను.
* గోదాన్ (కథల)

విశాలాంధ్ర

సంపుటి 2 విజయవాడ: శనివారం; మార్చి 20; 1954 ★ సంచిక 361

ఆంధ్రరాజధాని కర్నూలునగరంలో
శ్రేష్టమైన నేతిమిఠాయికి
రకరకముల బిస్కట్లు మరియు కేకులకు
జి. పుల్లారెడ్డి, (మిఠాయి వ్యాపారం)
మెయిన్ బజారు, పేట - కర్నూలు
బ్రాంచి బస్టాండు
టిఫార్టీలకు, పెండ్లి విందులకు సర్వింగు మాత్రమే ప్రత్యేకత.

తూర్పు బెంగాల్‌లో ఐక్యసంఘటన ప్రభుత్వస్థాపన ఖాయం

మొత్తం 237 ముస్లింస్థానాల్లో ఇప్పటికే ఐక్య సంఘటనకు 130 స్థానాలు రాగా, లీగ్‌కు 4 మాత్రమే

మరో రెండుసంవత్సరాలు ప్రెస్‌చట్టం పొడిగింపు

బిల్లును కడవరకూ ప్రతిఘటించుతూ సుందరయ్య, భూపేష్‌గుప్తగార్లపోరాటం

[విశాలాంధ్ర విలేఖరి]

న్యూఢిల్లీ, మార్చి 18

భారత పార్లమెంటు ఉభయసభల్లో తీవ్ర ప్రతిఘటన అనంతరం పత్రికల్లో అభ్యంతరకరమైన విషయాల ప్రచురణకు సంబంధించిన చట్టం 1954 జనవరి 29 వ తేదీనుండి మరో రెండు సంవత్సరాలు అమలులో ఉండటానికి నేడు ఆమోదించబడింది.

కమ్యూనిస్టు, తదితర సభ్యులు ప్రతిపాదించిన సవరణలన్నీ వీగిపోగా నేడు రాజ్యసభలో బిల్లు 99-25 వోట్లతో ఆమోదించబడింది.

ప్రజాసభలో ఇదివరకే బిల్లు ఆమోదించపడింపన్న సాకుతో దేశవ్యవహారాల మంత్రి డాక్టర్ కట్జూ బిల్లుకు ప్రతిపాదించబడిన సవరణలన్నింటినీ వ్యతిరేకించారు.

బిల్లుకు వ్యతిరేకంగా వోటు చేసిన వారిలో ప్రతిపక్ష సభ్యులతో పాటు కామినేనిలెడ్ సభ్యులైన డాక్టర్ పి. వి. కాశే, మేజర్ జనరల్ సోఖేగార్లున్నారు.

బిల్లుకు ప్రతిపాదించబడిన సవరణలన్నీ ముఖ్యంగా అనధికార వార్తా పత్రికల నిర్వచనం, చట్టం కాల పరిమితి, దరావతును చెల్లించడానికి ఉండే గడువు, ధరావతుల మొత్తాల తగ్గింపు, కోర్టులకు, ప్రభుత్వానికి, గల అధికారాలు—వీటిని గురించే ఉన్నాయి.

కట్జూమాట్లాడుతూ ఒకసమయంలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్ గుప్తవంకి చూపెట్టి "మిమ్ములను ఆశ్రయించే వారెవరూ లేరు" అన్నారు. డాక్టర్ కట్జూకు పండిట్ కుంజ్రూ సమాధానం చెపుతూ ప్రజా జీవిత వ్యవహారాలలో ఇంతకాలం సంబంధం ఉండీకూడా కట్జూ ప్రజాస్వామికానికి అలవాటు పడలేదన్నారు. ఈ మాత్రపు మెజారిటీతో ఎలాంటి అధికారాలు చూపెట్టకుండానే ఏ శాసనాన్ని అయినా ఈ సభలో ప్రభుత్వం చేయగలదన్నారు.

అప్పీలు చేసుకోడానికి వీలులేని పరిస్థితి

శ్రీ సుందరయ్య, భూపేష్‌గుప్తగార్లు తమ సవరణలను ఆమోదించవలసినదిగా దేశవ్యవహారాల మంత్రికి విజ్ఞప్తిచేస్తూ యీ బిల్లులోని కొన్ని క్లాజులద్వారా ప్రతిపక్షాలనూ, వాటికి చెందిన పత్రికలనూ అణచడానికి వీలవుతుందన్నారు.

సుందరయ్యగారు వాదించుతూ అసలు కోర్టుకు వెళ్ళి అప్పీలు చేసుకోడానికి కూడా పోలీసులు వీలుచిక్కనివ్వరంటూ "ప్రజాశక్తి" పత్రిక ఉదాహరణను ఇలా వివరించారు

1948 ఆంధ్రలో "ప్రజాశక్తి" పత్రికకు చెందిన ప్రెస్‌ను స్వాధీనం చేశారు. పత్రికకూ, ప్రెస్‌కు సంబంధించిన వారందరిపైనా వారంట్లు జారీ చేసి ఎవరూ కోర్టులకు వెళ్ళకుండా చేశారు. గాంధీజీ హత్య చేయబడిన సందర్భంలో ఆర్. యస్. యస్. కు చెందినవారు ప్రజలను రెచ్చగొడుతున్నా ప్రభుత్వం వారిపై ఎలాంటి చర్యను తీసుకోలేదు. ఇంతకంటే రాజకీయ విరక్షతకు వేరే ఉదాహరణ చెప్పవలసిన అవసరంలేదు.

శ్రీ భూపేష్‌గుప్త మాట్లాడుతూ కలకత్తా వీధుల్లో స్టాలిన్ నూ, మాలంకోవ్‌లను కించపరుస్తూ పోస్టు చేసిన వారిపై ప్రభుత్వం ఎలాంటిచర్యను తీసుకోలేదని తెలిపారు.

అనవసర కంగారు

"తల్లికడుపున చెడబుట్టారని" ఒక పత్రిక వ్రాసిన సంపాదకీయానికి డాక్టర్ కట్జూ చెప్పిన అభ్యంతరానికి భూపేష్ గుప్త సమాధానం చెపుతూ యిలా అన్నారు:

ఆసంపాదకీయాన్ని ఉత్తమసాహిత్యకళాఖండంగాపరిగణించారు. ఆసంపాదకీయం ప్రధాని నెహ్రూ పూర్ణ విశ్వాసాన్ని పొందిన ఒక ప్రముఖ రచయిత చేతనే వ్రాయబడింది. ఆయనకు నెహ్రూ కొంత పని కూడా అప్పచెప్పడం జరిగింది. ఆమాటలను రవీంద్రనాథ్ టాగూర్ కూడా ప్రయోగించాడు. ఇక ఈ ప్రయోగాలనే నిషేధించ వలసివస్తే కాళిదాసుని కుమారసంభవాన్ని, ఋతుసంహారం వగైరాలను కూడా నిషేధించవలసి వస్తుంది.

బిల్లు మూడో పఠనం సందర్భంలో సుందరయ్య, భూపేష్‌గుప్తల ఒత్తిడిపై డాక్టర్ కట్జూ నిజాయితీగల రాజకీయ కార్యక్రమాలకు ఈబిల్లు వర్తించకుండా చేయగలమని సభలో వాగ్దానంచేశారు. పత్రికా విచారణ సంఘం సిఫారుసులు బయటకురాగానే పరిశీలించి ఈఏడాది లోనే పార్లమెంటు శీతాకాలం సమావేశంలో ఒక సమగ్రమైన బిల్లును ప్రవేశపెట్టగలనన్నారు.

భూపేష్‌గుప్త విజ్ఞప్తి

చివరకు భూపేష్‌గుప్త మాట్లాడుతూ ఇలా అన్నారు:

పత్రికలంటే డాక్టరు కట్జూకు సరిపడకపోవచ్చు. కాని పత్రికలు కాంగ్రెసుకు అనుకూలంగా ప్రచారాన్ని ప్రారంభిస్తే అప్పుడాయన వాటిని ఆకాశానికెత్తుతారు. ఈ బిల్లు ఆయనకు ఏదో ఒక చిన్నబిల్లుగా కనబడవచ్చు. కాని యావద్దేశం ఈ బిల్లును ఒక సవాలుగా తీసుకొన్నది. స్వాతంత్ర్యంకోసం మనదేశంలోని పత్రికలు సాగించిన మహోజ్వల పోరాటానికి ఇదేనాంది పాట్లు. అయితే ఈ పోరాటంలో అనివోడిపోవచ్చు; కాని న్యాయం, ధర్మం వాటితరఫునే ఉన్నాయి. తన ముగింపు ప్రసంగంలో ఒక్క విషయాన్ని ఈ సభావేదికనుండి డాక్టర్ కట్జూ చెప్పాలని కోరుతున్నా. అదేమంటే, ఈబిల్లు ప్రతిపక్షంగా ఉండే రాజకీయ పార్టీలపైనా, సాంఘిక దురన్యాయాలను వ్యతిరేకించే పోరాడే వారిపైనా, కాంగ్రెసు ప్రతికూల అభిప్రాయాలుగలవారిపైనా, ప్రభుత్వాన్ని, దాని లోటుపాట్లను విమర్శించే వారిపైనా, ఉపయోగించబడవని స్పష్టం చేయాలి. ఈ సభలోనూ, ప్రజాసభలోనూ ఆయనకు చూపెట్టిన అసౌకర్యాలు, అసభ్యకరమైన పత్రికలను, పాత్రికేయ స్వాతంత్ర్యాన్ని నిషేధించలేదని తెలిపాలి.

వెంకటేశ్వర విశ్వవిద్యాలయం

స్థాపనకు కేంద్రాన్ని ఆంధ్ర ప్రభుత్వం కోరలేదట

న్యూఢిల్లీ, మార్చి 18

ఆంధ్రలో వెంకటేశ్వర విశ్వవిద్యాలయాన్ని స్థాపించేసందర్భంలో ఆంధ్ర ప్రభుత్వం కేంద్రాన్నిరుణాన్ని కోరలేదని నిన్న రాజ్యసభలో కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ కందూరి ప్రసాదరావుగారి ప్రశ్నకు సమాధానంగా ఆర్థికశాఖా మంత్రి తెలియజేశారు.

తాము కొత్త విశ్వవిద్యాలయ స్థాపన సందర్భంలో కొంత ఋణాన్ని మంజూరు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించినట్లు ఆంధ్ర ప్రభుత్వం ఆంధ్రశాసన సభలో ఇటీవల తెలియజేసిన విషయం పాఠకులకు విదితమే. (వి. వి.)

రాష్ట్రపతి ఫలితాల దృష్ట్యా పాక్ రాజ్యాంగ నిర్ణయ సభను రద్దుచేయాలని ఫజ్లుల్ హక్ డిమాండు

ఢాక్కా, మార్చి 19

తూర్పు పాకిస్తాన్ (బెంగాల్) ఎన్నికలలో ఈ వేళ టికి తేలిన ఫలితాలతో ప్రభుత్వ పక్షమయిన ముస్లింలీగ్ ఘోర పరాజయం ధృవపడి పోయింది. మొత్తం 237 ముస్లిం స్థానాలలో ఐక్య సంఘటనకు ఇప్పటికే 130 స్థానాలు లభించాయి. ముస్లింలీగ్‌కి 4 మాత్రమే.

మొత్తం తూర్పు పాకిస్తాన్ అసెంబ్లీ స్థానాలలో ఇప్పటికి సగానికిపై ఫలితాలు తేలాయి. అసెంబ్లీలో అత్యధిక సంఖ్యాకబలం ఇప్పటికే ఐక్యసంఘటనకు లభించింది.

ఈవేళ మధ్యాహ్నానికి తేలిన ఫలితాలివి.

ఐక్యసంఘటనకు 130 స్థానాలు.	
ముస్లింలీగ్‌కు	4
స్వతంత్రులు	8
గణతంత్రదళం	2
హరిజనులు	6

ఈవేళ సిరాజ్‌గంజ్, చిటగాంగ్ సాదర్ - రాంగర్ నియోజకవర్గాలు రెండిటిలోనూ ఐక్య సంఘటన అభ్యర్థులు గెలిచారు.

ఫజులుల్‌హక్ గెలిచిన రెండు స్థానాలలో ఈశాన్య ఫిరోజ్‌పూర్ నియోజకవర్గంలో ముస్లింలీగు అభ్యర్థి ధరావతును కోల్పోయాడు. రెండవ చోట సివిల్ సప్లయిస్ మంత్రి వోడిపోయినవిషయం పాఠకులకు తెలిసినదే.

నిన్న ముస్లింలీగ్ ఇరవై ఓట్ల మెజారిటీతో మాత్రమే, పశ్చిమ కూచ్ గ్రామ్ నియోజకవర్గంలో ఒక స్థానం గెల్చుకుంది. ఓడిపోయిన మాజీ అమీన్ మంత్రివర్గంలోని ఒక ప్రాంత మెంటరీ కార్యదర్శి దలాలుద్దీన్ అహ్మద్ అక్కడ గెలిచాడు.

రాజ్యాంగ నిర్ణయ సభ రద్దుకు హక్ డిమాండు

ఇప్పటి పాక్ రాజ్యాంగ నిర్ణయ సభను వెంటనే రద్దుచేసి, ప్రజలకు నిజంగా ప్రాతినిధ్యం వహించే కొత్త సభకుఏర్పడటానికి ఐక్యసంఘటన నాయకుడు ఫజులుల్ హక్ అప్పటే పిలుపిచ్చాడు. ఇప్పటికి ఆమోదించబడిన రాజ్యాంగంలో ప్రధాన సూత్రాలను కొన్నింటిని తూర్పు పాకిస్తాన్ ప్రజలు ఆమోదించడంలేదని అతనన్నాడు.

చట్టరీత్యా ఇలాంటి మార్పులేమీ అవసరం లేకపోయినా, తూర్పు పాకిస్తాన్ ఎన్నికల ఫలితాలు, రాజ్యాంగ నిర్ణయం విషయంలో తీవ్రమైన పరిశీలనకు అవకాశం తప్పకుండా కలిగిస్తాయని ఇక్కడి రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

ముస్లింలీగ్ ప్రభుత్వ విధానాలను, కార్యకలాపాలను ఇక్కడి ముస్లింలీగ్ ముఖ్యులే కొందరు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

ప్రముఖ ముస్లింలీగ్ దినపత్రిక 'డాన్' నేడు "పవిత్ర ప్రజాభిప్రాయం" అనే శీర్షిక క్రింద సంపాదకీయం రాస్తూ, "ముట్టమొదటిసారిగా ఓటింగుహక్కు పొందిన వారితోసహా లక్షలాది పాకిస్తాన్ ప్రజలు తమ ఓటు విలువను, శక్తిని గుర్తించి, దీక్షతో దానిని ఉపయోగించారు. ఈ విషయం పవిత్రమైనది, అత్యంత ప్రాముఖ్యతగలది," అని అన్నది.

'డాన్' ఇంకా ఇలా రాసింది:

"అప్రయోజకుడయిన కొడుకుని తండ్రి ఎలా విడిచిపెట్టేస్తాడో, అలాగే తూర్పు పాకిస్తాన్ ప్రజలు ముస్లింలీగ్‌ని విసర్జించారు. ఇప్పటి నాయకత్వం లీగ్‌ని, అధికారస్థానాల్లో కూర్చున్న కొద్దిమంది వ్యక్తులకింద దాసీదానినిగా

(మిగతా 4 వ పేజీలో)

"తాసుపిల్లె మంత్రివర్గంలో కాంగ్రెస్ పార్టీదే పైచేయి"

కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టినగతే దీనికీ తప్పదని కమ్యూనిస్టుపార్టీ పొలిట్‌బ్యూరో హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 17

తిరువాన్కూర్-కొచ్చిన్‌లో ఏర్పడిన ప్రభుత్వం పేరుకు ప్రజాసోషలిస్టు ప్రభుత్వం అయినప్పటికీ నిజానికి అది కాంగ్రెస్-ప్ర. సో. మిశ్రమ ప్రభుత్వమేనని, అందులో కాంగ్రెస్‌దే పై చేయిగావుంటుందని భారత కమ్యూనిస్టుపార్టీ పొలిట్‌బ్యూరో నేడొక ప్రకటనలో తెలియజేసింది.

ఆ ప్రకటనలో ఇలా వుంది:

"తిరువాన్కూర్ - కొచ్చిన్ లో ఏర్పడిన ప్రభుత్వం శ్రీ అశోక్ మెహతా చెబుతున్నట్లు ప్రజాప్రభుత్వమూ కాదు; కనీసం దానిని ప్రజాసోషలిస్టు ప్రభుత్వమని కూడా పిలువడానికి వీలులేదు. కాంగ్రెస్‌పార్టీకి అందులో స్థానంలేక పోయినప్పటికీ, అది, ఆచరణలో కాంగ్రెస్ - ప్రజాసోషలిస్టు మిశ్రమ ప్రభుత్వంగానే వుంటుంది. ఈ మిశ్రమ ప్రభుత్వంలో కాంగ్రెస్‌దే పై చేయిగా వుంటుంది కూడా.

ఇలాంటి ప్రభుత్వం కాంగ్రెస్‌పార్టీ ఇంతవరకూ అనుసరిస్తూ వచ్చిన విధానాలకు విభిన్నమైన విధానాలను అనుసరించజాలదు. అందుచే దానిని ప్రజాతంత్రవాది ఎవ్వడూ బలపరచజాలడు. ఇట్టి ప్రభుత్వాన్ని ఏర్పరచడంలో ప్రజాసోషలిస్టు నాయకత్వం ప్రజాభిప్రాయాన్ని గడ్డిపోచతో సమానంగా పరిగణించింది.

తాము విజయం సాధించామని, అతి తెలివితేటలతో వ్యవహారం నడిపామని ప్రజా సోషలిస్టు నాయకులు జబ్బలు చరుచుకోవచ్చు. అన్ని సూత్రాలకు తిలోదకాలివ్వడం ద్వారా, ప్రజల ప్రయోజనాలనుత్రోసి పుచ్చటం ద్వారా సాధించిన ఈ విజయం చాల లిక్కువకాలమే మన్నుతుంది. కాంగ్రెసును ఓడించిన ప్రజలకు కాంగ్రెస్ మిత్రులను, అనుచరులను ఎలా ఓడించాలో కూడా తెలుసు."

రాజ్యసభ రద్దుకు తీర్మాన ప్రతిపాదన

న్యూఢిల్లీ, మార్చి 18

రాజ్యసభను రద్దు చేయాలని సూచిస్తూ ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ గురుపాదస్వామి ప్రతిపాదించిన తీర్మానంపై నేడు ప్రజాసభ కొంతసేపు చర్చ జరిపింది

"కేంద్రంలో రెండవసభ అవసరం రాజ్యాంగంలో ఈ విషయమై తగు సవరణలు చేయడానికి చర్యలు తీసుకోవాలి" అని శ్రీ గురుపాదస్వామి తీర్మానం పేర్కొంటున్నది.

ఆయన తన తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఇలా అన్నాడు:

"పరోక్షంగా ఎన్నకోబడిన రాజ్యసభలాంటి దానికి ప్రజాస్వామ్యంలో స్థానంలేదు. తొందరపాటుతో ఏర్పడిన సవరణలను అమలుపరచడానికు రెండవసభ అవసరమని వాదించవచ్చు. కాని గత రెండు సంవత్సరాల అనుభవం చూచినట్లయితే, రెండు మూడు స్వల్ప సవరణలు ఆమోదించడం తప్ప, ప్రజాసభకన్నా రాజ్యసభ ఎక్కువ తొందరపాటు తేటలను, దూరదృష్టిని ప్రదర్శించలేదు."

కేరళ సోషలిస్టుపార్టీ కార్యదర్శి విమర్శ

త్రివేండ్రం, మార్చి 18

కాంగ్రెస్‌పార్టీ మద్దతుతో తిరువాన్కూర్ కొచ్చిన్ ప్రభుత్వ బాధ్యతను ప్రజాసోషలిస్టుపార్టీ స్వీకరించడాన్ని కేరళ సోషలిస్టుపార్టీ కార్యదర్శి జాన్ మంజూరాన్ నేడిక్కడ ప్రకటనలో విమర్శించారు. "ప్రజాసోషలిస్టు అభ్యర్థులకు వోటుచేసిన ప్రజలు అభీష్టానికి, ఎన్నికల ప్రచారంలో ప్ర. సో. నాయకులుచేసిన ప్రకటనలకు ఇది వ్యతిరేకం"అన్నారు.

"రాష్ట్ర ప్రజా సోషలిస్టుపార్టీ తమ జాతీయ కార్యవర్గం ఒత్తిడి మూలంగా ఐక్యసంఘటన అనుకూలతను కాంగ్రెస్ అనుకూలతగా మార్చుకోవలసి వచ్చింది. అఖిల భారత నాయకత్వం పేరుతో స్థానిక ప్రయోజనాలు, ప్రజల తీర్పు విస్మరింపబడ్డాయి. మన రాజకీయాలలో ఇతరుల జోక్యం వుండరాదని, మన సమస్యలను మనమే పరిష్కరించుకోవాలని మొదటి నుంచి కేరళ సోషలిస్టు పార్టీ అవలంబిస్తూ వచ్చిన వైఖరిని ఈ విషయం బుజువు చేస్తున్నది."

దేశం నలుమూలలనుంచీ కర్నూలుకు వేలాదిరైతుకూలీ యాత్రికులపయనం

కొండారెడ్డి బురుజువద్ద బహిరంగ సభకు సన్నాహాలు

కర్నూలు, మార్చి 19

ఆంధ్రరాజధాని నగరం కర్నూలు నగరానికి రైతుకూలీ యాత్రికులు ఆంధ్రదేశం నలుమూలలనుంచీ జట్లు జట్లుగా వేల సంఖ్యలో వచ్చి చేరుతున్నారు. మూపున బియ్యం మూటలు పెట్టుకొని స్త్రీలు శిశువులతో సహా అసంఖ్యాక ప్రజానీకం ఈ యాత్రలో పాల్గొంటున్నారు.

అనుకొన్న ప్రకారంగానే ప్రభుత్వం ప్రత్యేక పోలీసు పిబ్బందిని రావించింది. ఉక్కు టోపీ పోలీసులు నగరంలో అనవసరంగా హడావుడి ప్రారంభించారు. వారుల సన్నింటినీ అటకాయించి రైతులను ఎక్కడికి? వెళ్ళనివ్వకుండా నిర్బంధిస్తున్నారు. కొందరు సాయిబాబా దేవాలయానికి కూడా పోరాదని ఆంక్ష పెడుతున్నారు.

నిన్న కర్నూలుకు చేరుకొన్న రైతుయాత్రికులంతా ఇంతవరకూ పార్కులలోనే బస చేశారు. ఇప్పుడు జట్లు జట్లుగా వస్తున్న వారు కూడా అక్కడికే చేరుతున్నారు.

రేపు కొండారెడ్డి బురుజువద్ద పెద్ద సమావేశం జరిపి అక్కడ నుంచి ఊరేగింపు తీయడానికి ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. (వి. వి.)

1954 మార్చి 20 శనివారం
విజయ సంవత్సరం
ఫాల్గుణ బహుళ
పాడ్యమి రా. 6-58
హస్త తె. 4-51

విశాలాంధ్ర

20-3-54 శనివారం

జెనీవా సమావేశం

కొరియా, ఇండోచైనా సమస్యల పరిష్కారానికి జెనీవాలో అగ్రరాజ్యాలయిదూ, (అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, సోవియట్ రష్యా, చైనా) కొరియా యుద్ధంలో పాల్గొన్న ఇతర దేశాలూ, సమావేశమవాలని బెర్లిన్ సమావేశంలో సోవియట్ ప్రతినిధి చేసిన సూచన ఏకగ్రీవా మోదం పొందింది.

ఇంత వరకూ చైనా ప్రజా రిపబ్లిక్‌ను గుర్తించకుండా చాంగ్-కై-షేక్ ముఠాను చైనా ప్రజల ఏకైక ప్రతినిధిగా గుర్తిస్తూ వచ్చిన అమెరికా వైఖరికి యిది చెంపపెట్టు. మొట్టమొదటి సారిగా చైనా ప్రజారిపబ్లిక్‌ను అంతర్జాతీయ చర్చల్లో పాల్గొనడానికి ఆహ్వానించడం ప్రపంచ శాంతి కాముక శక్తుల కొక గణనీయమైన విజయం.

బెర్లిన్ సమావేశ తీర్మానానుసారం ఏప్రిల్ 26 వ తేదీని పూర్వపు నానాజాతి సమితి కార్యాలయంలో అగ్రరాజ్యాలయిదూ సమావేశం కావాలి.

ఈ నిర్ణయాన్ని కాలదన్ని జెనీవా సమావేశాన్ని వాయిదా వేయడానికి అమెరికా ప్రయత్నిస్తోంది. అమెరికా విదేశాంగ మంత్రి డల్లెస్ యీ నెల 16 వ తేదీని చేసిన ప్రకటనే యిందుకు తార్కాణం.

డల్లెస్ తన ప్రకటనలో, సోవియటు ప్రభుత్వం సాచివేత విధాన మవలంబిస్తోందని ఆరోపించాడు. బెర్లిన్ సమావేశంలో మాలాంటావ్ చైనా ప్రజారిపబ్లిక్‌కు సమానహోదా యిచ్చే సూచన చేయనందుకు పెకింగ్ ప్రభుత్వం అసంతృప్తి చెందిందట! సోవియటు నాయకులీవిషయంలో చైనా ప్రభుత్వానికి నచ్చజెప్పడానికి ప్రయత్నిస్తున్నారట! - అందుచేత జెనీవా సమావేశం ఆలస్యంగా ప్రారంభం కావచ్చునట!

ఇదీ డల్లెస్ ప్రకటన యొక్క సారాంశం.

తన నేరాన్ని కప్పిపుచ్చుకోడానికి ఇతరులపై నేరారోపణలు చేయడం అమెరికాకు కొత్త కాదు. అంతర్జాతీయ ఒడంబడికలను ఉల్లంఘించడంలో ఆరితేరిన అమెరికన్ పాలకులు బెర్లిన్ సమావేశం యొక్క నిర్ణయాన్ని కాలదన్నేటందుకు ప్రయత్నిస్తున్నారు.

డల్లెస్ తన ప్రకటనలో చూపిన కారణ మెంత హాస్యాస్పదమైపోదో మరునాడే బయటపడింది. సోవియటు ప్రభుత్వం, చైనా ప్రజా రిపబ్లిక్ బెర్లిన్ సమావేశం నిర్ణయించిన తేదీని, స్థలాన్ని ఆమోదిస్తూ తీర్మానాలు చేశాయి. దీనితో డల్లెస్ బండారం బయట పడింది.

ఇంతకూ జెనీవా సమావేశం అంటే అమెరికా కింత భయ మెందుకు?

అక్కడ చైనా, సోవియటు ప్రతినిధులతో కలిసి కొరియా సమస్యను శాంతియుతంగా పరిష్కరించే మార్గాలను గురించి చర్చించవలసి యుంటుంది. ఇండోచైనాలో జరిగే దురాక్రమణ యుద్ధాన్ని తామెందుకు ప్రోత్సహిస్తున్నారో సంజాయిషీ చెప్పుకోవలసి వస్తుంది. ఇందుకు అమెరికా సిద్ధంగా లేదు.

ఉత్తర, దక్షిణ కొరియాలు ప్రజాస్వామ్యసూత్రాల కనుగుణ్యంగా సమైక్యంచెంది యుద్ధ విరమణ దశెనురచి శాంతియుత నిర్మాణంవైపు పురోగమించాలనీ, ఇండోచైనాలో ఫ్రెంచి సామ్రాజ్యవాదులు సాగిస్తున్న దురాక్రమణ యుద్ధానికి అమెరికా సహాయం చేయడం మాని, ఆ దేశప్రజల స్వాతంత్ర్యాన్ని గుర్తించాలనీ శాంతికాముకులంతా కోరుతున్నారు. ఈ రెండు సమస్యల పరిష్కారం మీద ఆసియాలో శాంతి చాలవరకు ఆధారపడియుంది.

కాని అమెరికా యిందు కంగీకరించడంలేదు. తన కీలుబొమ్మ సింగ్మన్ రీ ద్వారా అది దక్షిణ కొరియాను వలస దేశంగా ఉంచుకొని యుద్ధ సన్నాహాలను తీవ్రతరం చేస్తూంది. ఇండోచైనా యుద్ధానికయ్యే ఖర్చులో అమెరికా 100 కి 78 వంతులు ఈ యేడు భరించడానికి నిశ్చయించుకొంది. అక్కడికి విపరీతంగా మారణాయుధాలను ఎగుమతి చేస్తూంది.

ఈ యుద్ధోన్మాద చర్యలు జెనీవా సమావేశంలో చర్చకు వచ్చినప్పుడు సోవియటు, చైనా ప్రతినిధులు అమెరికా అనుసరించే విధానాన్ని తూర్పారబడతారు. ప్రపంచ ప్రజాశక్తుల ముందు అమెరికా వైఖరి బహిర్గత మవుతుంది. అందుకనే, డల్లెసు సోవియటు, చైనాల మీద అబద్ధపు ఆరోపణలు చేసి కాలయాపన చేయడానికి ప్రయత్నిస్తున్నాడు. కాని ఆ రెండు ప్రభుత్వాలూ చేసిన విస్పష్ట ప్రకటనలు అమెరికా పన్నాగానికి గొడ్డలిపెట్టు.

అమెరికా పన్నాగానికి సోవియట్ గొడ్డలిపెట్టు

జెనీవా సమావేశానికి స్థల, కాలనిర్ణయంపై అధికార ప్రకటన

మాస్కో, మార్చి 17

కొరియా, ఇండోచైనా సమస్యలపై జెనీవాలో జరుపనిశ్చయించిన సమావేశాన్ని, వెనుకటి నానాజాతి సమితి భవనంలో జరపడానికి సోవియట్ ప్రభుత్వం నేడు తన అంగీకారాన్ని తెలిపింది. మొదట నిర్ణయించిన ప్రకారం ఏప్రిల్ 26 వ తేదీనే ఈ సమావేశం జరగాలని స్పష్టం చేసినట్లు కూడా 'టాస్' వార్తాసంస్థ ప్రకటించింది.

జెనీవాలోని ఆ భవనంలో సమావేశం జరపాలని అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు ప్రభుత్వాలు మూడూ, మాస్కోలోని అమెరికన్ రాయబారి బాహ్లెన్ ద్వారా సోవియటు ప్రభుత్వానికి ఇటీవల సూచించాయి.

ఇందుకు సోవియట్ ప్రభుత్వపు సమ్మతిని ఉప విదేశాంగమంత్రి వాసిలి కుజ్నెట్సోవ్, అమెరికా రాయబారి బాహ్లెన్, జవాబు విపరాలను తెలుపనిరాకరించాడు. కాని అంతలోనే ఆ విషయమై సోవియటు అధికార ప్రకటన వెలువడింది.

పత్రికా విలేఖరుల సమావేశంలో నిన్ననే ఆరోపణలు సాగించాడు.

కొరియా, ఇండోచైనా సమస్యల పరిష్కారాన్ని అభిలషిస్తున్న బ్రిటిష్, ఫ్రెంచి అధికారవర్గాలు డల్లెస్ మాటలకు తీవ్రఆందోళన వెలిబుచ్చారు.

ఈవేళ సోవియట్ జవాబు తెలిసిన తరువాత కూడా అమెరికా రాయబారి బాహ్లెన్, జవాబు విపరాలను తెలుప నిరాకరించాడు. కాని అంతలోనే ఆ విషయమై సోవియటు అధికార ప్రకటన వెలువడింది.

అనంతపురం బోర్డు టీచర్ల జీతాలు

వెంటనే అందజేయాలని విద్యామంత్రి ఆదేశం

కర్నూలు, మార్చి 18

అనంతపురం జిల్లాబోర్డు ఉపాధ్యాయులకు గత జనవరినెల నుండి బకాయి పడిన జీతాలను వెంటనే అందజేయవలసిందని నిన్నటిదినం విద్యా మంత్రి శ్రీ పట్టాభిరామారావుగారు అధికారులను ఆదేశించారు.

నిన్నటిదినం అనంతపురంజిల్లా ఉపాధ్యాయసంఘం తరఫున శ్రీ ఆర్. హనుమంతప్పగారు విద్యా మంత్రిని కలుసుకొని బోర్డు ఉపాధ్యాయులకు బకాయిపడిన జీతాల విషయమై ఒక విజ్ఞప్తి పత్రం సమర్పించారు.

కమ్యూనిటీప్రాజెక్టు, పరిశ్రమల పద్దులకు శాసనసభ ఆమోదం

గోదావరి లోయలో బొగ్గు తవ్వకానికి అనుమతి కోరుతూ కేంద్రానికి ఆంధ్ర అభ్యర్థన

కర్నూలు, మార్చి 18

ఆంధ్ర శాసనసభలో నేడు కమ్యూనిటీ ప్రాజెక్టులు - పరిశ్రమల పద్దులపై సభ్యులు చర్చ జరిపి, వాటిని ఆమోదించారు. సహకార పద్దులపై చర్చ సందర్భంలో మంత్రులు సభ్యుల తీవ్ర విమర్శకు గురికావలసి వచ్చింది.

గాంధీగారి నాయకత్వాన గ్రామ పునర్నిర్మాణ వ్యవహారాలనుగురించి ఎంతో అనుభవం గడించుకొన్న ఈ దేశంలో నేడు గ్రామోద్ధరణ ఎలా చేయాలో అమెరికన్ నిపుణులు చెప్పవలసిన పరిస్థితి ఏర్పడ్డం చాలా విడ్డూరంగానే వుంది అని ప్రతిపక్ష నాయకులు శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు చేసిన విమర్శ మంత్రులకు - ముఖ్యంగా కాంగ్రెసు మంత్రులకు కష్టంగానే తోచింది.

అయితేనేం కమ్యూనిటీ ప్రాజెక్టుల మంత్రి సంజీవయ్యగారు మాత్రం ఈ విమర్శకు జవాబుయివ్వకుండా తప్పించుకొన్నారు. కాని కసిమాత్రం పట్టలేక నాగిరెడ్డిగారి మీద వ్యక్తిగత విమర్శలు చేసి సంతృప్తి పడ్డారు. గ్రామోద్ధరణ శాఖల్లో సమన్వయం లేదని నాగిరెడ్డిగారు విమర్శించగా, ఈ విమర్శను ప్రతిపక్ష నాయకులు మంత్రుల దగ్గర ఎరువు తెచ్చుకొన్నారని, ఈ విషయాన్ని లోడ మంత్రులే సభలో ప్రకటించారని సంజీవయ్యగారు అన్నారు.

ఓడిపోయిన కాంగ్రెసు అభ్యర్థులను కమ్యూనిటీ ప్రాజెక్టు అధికారులుగా ప్రభుత్వం నియమిస్తోందని చాలామంది సభ్యులు విమర్శించారు. ఈ విమర్శ మంత్రిగారికి కోపం తెప్పించింది. ఆయన ఉద్రేకంగా మాట్లాడుతూ ప్రభుత్వానికి అటువంటి వుద్దేశం లేదని లక్షసార్లు ప్రశ్నాసమయంలో చెప్పినా కానీ ఇంకా ఇలావిమర్శించడం ఉచితం కాదన్నారు.

కమ్యూనిటీ ప్రాజెక్టు నిర్వహణలో వున్న అమెరికన్ అధికారులు అనుకూలా స్పద కార్యకలాపాలలో పాల్గొన్నట్లు తోచినట్లయితే ఆవిషయాన్ని కేంద్రానికి తెలియపరుస్తామని హామీఇచ్చారు.

పరిశ్రమల పద్దు

తర్వాత మంత్రి శ్రీ బలుసు పట్టాభిరామారావుగారు పరిశ్రమల పద్దును సభవారి ఆమోదానికి ప్రతిపాదించారు. దీనికి ప్రగడ కోటయ్యగారు కోత తీర్మానం పెట్టారు. కుటీర పరిశ్రమలకు ప్రత్యేక డైరెక్టరును నియమించాలని, ఆంధ్ర దేశంలో ఒక చేనేత పరిశోధక కేంద్రాన్ని నెలకొల్పాలని శ్రీకోటయ్యగారు సూచించారు.

ప్రజా ప్రతినిధులు శాసనసభ్యులతో ఒక పారిశ్రామిక సలహా సంఘాన్ని నెలకొల్పాలని శ్రీ మేకారంగయ్యప్పారావుగారు సూచించారు.

నెల్లూరుజిల్లాలో బంగారు గనులున్నాయనీ ప్రభుత్వం వాటిని త్రవ్వించాలని శ్రీ క్రోవి రామయ్యచౌదరిగారు సూచించారు.

శ్రీ ఆదికేశవులు నాయుడుగారు ప్రసంగిస్తూ చిత్తూరులోవున్న వనస్పతి, కాగితం, అట్టల మిల్లులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సూచించారు.

గుంటూరులో ఒక సిగరెట్టు ఫ్యాక్టరీని నెలకొల్పాలని శ్రీ వేములపల్లి శ్రీకృష్ణగారు సూచించారు.

ఆంధ్రదేశంలోవున్న అపారఖనిజ సంపదను వినియోగించి దేశాన్ని పారిశ్రామికవంతం చేయాలని శ్రీసి.వి.కె. రావుగారు సలహాయిచ్చారు.

ప్రభుత్వం విలాస వస్తువుల ఎగుమతిని బహిష్కరించాలని, భారీపరిశ్రమకు ప్రోత్సాహంయివ్వాలని శ్రీ ఎం. పి. సుబ్బారెడ్డిగారు సూచించారు.

శ్రీమోటూరు హనుమంతరావుగారు మాట్లాడుతూ చిన్న పరిశ్రమలను ప్రోత్సాహించే దృష్టితో భారీపరిశ్రమలను ఉపేక్షించడం చాలా ప్రమాదకరం అన్నారు.

'గోదావరి లోయలో బొగ్గు

చర్చకు పరిశ్రమల మంత్రి పట్టాభిరామారావుగారు జవాబిస్తూ గోదావరి ప్రాంతంలో బొగ్గును త్రవ్వడానికి అనుమతించవలసిందిగా ఆంధ్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి రాసినట్లు చెప్పారు.

ఆంధ్ర స్వర్ణకారుల నైపుణి స్విట్జర్లాండులో గడియారాలు తయారు చేసే వారికన్నా మిన్నగా వుందని, వీరికి తగిన పని చూపించడానికి ప్రభుత్వం ఆలోచిస్తోందని అన్నారు.

తర్వాత సభవారు పద్దును ఆమోదించారు.

సహకార పద్దు

అటుపిమ్మట సహకారశాఖా మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యగారు 56 లక్షల 20 వేలకు సహకార పద్దులు ప్రతిపాదించారు.

శ్రీ ఖండవల్లి కృష్ణారావుగారు కోత తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ సహకార సంఘాలకు ప్రభుత్వం డైరెక్టరును నియమించే పద్ధతిని తీవ్రంగా విమర్శించారు. సహకార సంఘాలపై నిరంకుశ పద్ధతులను రుద్దడంకోసం వాటిని రిజిస్టరు చేసే పద్ధతిని కూడా ఆయన నిరసించారు. ఈ పద్ధతి అసలు సహకార సిద్ధాంతానికే అపచారం అని ఆయన పేర్కొన్నారు.

అసలైన అవధికార సహకారసంఘాలను ప్రభుత్వం అణచివేస్తోందని, సహకార సిద్ధాంతాలను ప్రచారం చేసేవారిని "విధ్వంసకులు" అనే నేరారోపణ చేయడం శోచనీయం అని ఆయన విమర్శించారు.

అంతర్జాతీయ సహకార దినోత్సవాలనూ, సహకార కార్యకలాపాలనూ పాల్గొనడం ఒక నేరంగా ప్రభుత్వం పరిగణిస్తోందన్నారు.

నేడు సహకార సంఘాలను భూస్వాములు, పెట్టుబడిదారులు ఆక్రమించారనీ వారు దేశంలో ఒక పోటీ సహకార పద్ధతిని సృష్టిస్తున్నారనీ ఆయన పేర్కొన్నారు

సహకార సంఘంలో ఎవరికీ సభ్యత్వాన్ని నిరాకరించ కూడదని, నాడే అని నిజమైన సహకార సంఘం కాగలదని ఆయన అన్నారు.

ఈ ప్రసంగం ఇలా సాగుతూ వుండగా సభ రేపటికి వాయిదా పడింది.

ఆశియాపై ఆధిపత్యానికి అమెరికా చేస్తున్న కుట్రలు

పాక్-అమెరికాసంధిని నిరసిస్తూ, హైద్రాబాద్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుని తీర్మానం

హైద్రాబాద్ మార్చి 17

"పాక్-అమెరికా సైనిక ఒడంబడిక పాకిస్తాన్‌ను అస్వతంత్రదేశంగా తయారుచేయుటేకాక, యుద్ధ శిబిరంలోకి భారతదేశాన్నియీడ్చుటకేఉద్దేశించబడింది" అనినేడుహైద్రాబాద్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ దేశపాండే ఒక తీర్మానం ప్రవేశ పెడుతూ స్పష్టం చేశారు.

ఈ తీర్మానంపై చర్చలో అధికార అధికారసభ్యులందరూ పాల్గొన్నారు.

"పాక్ - అమెరికా సైనిక సంధి మూడవ ప్రపంచ యుద్ధాన్ని దగ్గరకు తెస్తుందనీ, ఆగ్నేయా ఆసియా నంతను దురాక్రమణ సన్నాహాలకు వేదికగా చేస్తుందని శ్రీ దేశపాండే ప్రవేశపెట్టిన తీర్మానంపై హెచ్చరించింది.

భారతపాకిస్థాన్ ప్రజలమధ్య స్నేహభావం ఇతోధికంగా పెంపొందించాలని, ఈ సైనిక ఒడంబడికకు వ్యతిరేకంగా భారతప్రభుత్వం ఆందోళన ప్రారంభించాలనీ, భారత పాకిస్థాన్ దేశాలమధ్య ఐక్యతను పెంపొందించుటకు, ఆశియాలో శాంతిని సంరక్షించేటందుకు ఉద్యమం ప్రారంభించాలని కూడా తీర్మానంలో కోరబడింది.

తీర్మానానికి శ్రీ కొండా లక్ష్మన్ (కాంగ్రెసు); శ్రీ అంకుశరావు ఘరే (యు. పి. పి.) గార్లు రెండు చిన్న సవరణలు ప్రతిపాదించారు.

అమెరికా కుట్ర

తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ దేశపాండే ఇలా అన్నారు:

రెండవ ప్రపంచ యుద్ధానంతరం నుండి అమెరికా ప్రపంచాధిపత్యంకోసం తీవ్ర ప్రయత్నాలు ప్రారంభించింది. ప్రపంచ మార్కెట్లన్నీ తనవశం చేసుకొని తన దేశంలో ముంచుకువచ్చే ఆర్థిక సంక్షోభాన్ని ఇతర దేశాలమీద రుద్దాలనేదే అమెరికాఉద్దేశ్యం. అందుకే ప్రపంచమంతటా అమెరికా సైనిక వైమానిక స్థావరాలను నెలకొల్పుతోంది.

సోవియటు చైనాదేశాల చుట్టూ ఈ సైనికస్థావరాలు నిర్మించుతూండటం కూడా గమనించవలసిన విషయం. మరో ప్రపంచయుద్ధంవస్తే ఈదేశాలను ఎదుర్కొనడానికే ఈ సైనిక స్థావరాలు నెలకొల్పుతున్నట్లు అమెరికా చెబుతోంది. హిట్లరుఅనుసరించిన పంథానే నేడు అమెరికా అనుసరిస్తోంది.

భారతదేశాన్ని లొంగదీసే యత్నం

భారతదేశం తన ప్రజల జీవన ప్రమాణాన్ని అభివృద్ధిచేసుకొనుటకు, నిరుద్యోగం, దారిద్ర్యం తొలగించుకొని, శాంతి అభ్యుదయాలతో జీవించుటకు ప్రయత్నిస్తున్నది. కాని ఆశియాలో భారతదేశం బలమైన దృఢవత్తరమైన దేశంగా తయారవటం అమెరికాకు యిష్టంలేదు. భారత దేశం బలహీన దేశంగా ఉంటేనే తన ప్రాబల్యం సాధ్యమవుతుందని అమెరికా ఉద్దేశ్యం. గతిమాడు సంవత్సరాలుగా భారతదేశాన్ని తన ప్రాబల్యం క్రిందకు లాగుకొనాలనిచేసిన ప్రయత్నాలు ఫలింపకపోవటంతో అమెరికా నేడు పాకిస్థాన్‌తో సైనిక ఒడంబడికకు తెగబడింది.

ఈ సైనిక సహాయంద్వారా కాశ్మీర్ సమస్యను ఆయుధాలతో పరిష్కరించాలని పాకిస్థాన్ భ్రమపడుతున్నదనీ కాని ఈ సైనిక సహాయం పాకిస్థాన్‌కే చెడిపికొట్టుకి మానదని దేశపాండే అన్నారు.

ఆర్థిక సహాయం అనే ఎరచూపి భారతదేశాన్ని బుట్టలో వేసుకొనడానికి అమెరికా ప్రయత్నిస్తున్నదనీ, ఈ మోసాన్ని కనిపెట్టాలనీ అన్నారు.

అంతర్గత బహిర్గత శత్రువులను ఎదుర్కొనడానికి, దేశపురోభివృద్ధిని సాధించడానికి అన్ని రాజకీయ పక్షాలతో కూడిన ఐక్యసంఘటన నెలకొల్పాలని శ్రీ దేశపాండే సూచించారు.

శ్రీ కొండా లక్ష్మన్ (కాం) ప్రసంగిస్తూ పాకిస్థాన్, ఈ ఒడంబడికను భారతదేశంపై దురాక్రమణ జరపాలనే దురుద్దేశ్యంతోనే చేసుకున్నదని ఖండించారు.

శ్రీ అక్తార్‌హుస్సేన్ (ఫ్రంట్) మాట్లాడుతూ ఇదొక జాతీయ ఉపద్రవకర సమస్య అనీ అందుచేత అఖిలపక్ష కమిటీద్వారా ఈ ప్రమాదాన్నెదుర్కోవాలనీ అన్నారు.

శ్రీ అంకుశరావు ఘరే(యు.పి.పి.) దేశమంతటా నిర్బంధ సైనిక శిక్షణప్రవేశపెట్టాలన్నారు.

పండిత్ నరేంద్రజీ (కాం) తమ ప్రసంగంలో, యావత్తు స్వేచ్ఛా ప్రపంచం ఈ ఒడంబడికను ఎదుర్కోవాలని అన్నారు. ఈ ఒడంబడిక ఆశియా ప్రజలకు వ్యతిరేకమైన ఒడంబడికఅనీ, ఆశియాలోని పెద్దదేశాలను బలహీనపరచాలనే ఉద్దేశ్యంతోనే ఇది చేయబడిందనీ అన్నారు.

ఆశియా ప్రజలు ఆశియా ప్రజలనే హతమార్చేటట్టు చేయుటకే ఈ సైనిక ఒడంబడిక ఉద్దేశ్యించ బడిందని శ్రీ వి. బి. రాజు (కాం.) అన్నారు.

చర్చ జరుగుతూంది.

లాహోరు పత్రికలపై ఉద్యోగుల ఒత్తిడి

ఇరాక్‌రాజు ఆగమన సందర్భంలో అలంకరణ చేయవలసిందని

లాహోర్, మార్చి 17

రేపు ఇరాక్‌రాజు ఇటుకడి రానున్న సందర్భంలోని వర్తకులపైన, తమ భవనాలకు, దుకాణాలకు అలంకరణలు చేయవలసిందని ఉద్యోగులు బలవంతంచేస్తున్నట్లు పాక్ పంజాబ్‌లోని ప్రతిపక్ష సభ్యులిద్దరు నేడు వెల్లడి చేశారు.

మహమ్మద్ షఫీ, సి. ఇ. గిల్సన్ అను సభ్యులిద్దరూ తమ ప్రకటనలో ఇలా తెలియజేశారు.

"పాకిస్థాన్ ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న సమయంలో ఇరాక్‌రాజు వచ్చినమీద అలావుంచి, ప్రజలు కష్టపడి సంపాదించు కొన్న ధనాన్ని ఇలాంటి విషయాలకు దుబారా చేయమని వత్తిడి తేవడం అమానుషం. ఈ విషయాన్ని మేము తీవ్రంగాఖండించుతున్నాం."

తూర్పు కృష్ణా ఎన్.జి.వోల కోర్కెలలో ప్రధానమైన వాటిని ఆయన సభవారికి వినిపించారు. ఆ కోర్కెలివి.

(1) కేంద్ర పే కమిషన్ నిర్ణయించిన జీతాలను అమలు పరచాలి. (2) ధరల పెరుగుదలనుబట్టి కరువు భత్యం మంజూరు చేయాలి. (3) 90 రోజులకు మించి 'ఎర్న్‌డ్ లీవు' వుండరాదనే నిబంధనను తొలగించాలి. (4) కాన్సిడెన్షల్ రిపోర్టు పద్ధతిని తొలగించాలి.

ఈ కనీస కోర్కెలను అంగీకరించనిదే పని సక్రమంగా సాగదని ఆయన అన్నారు.

జవానుకన్నా గుమాస్తా బ్రతుకు కనాకష్టం!

శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు మాట్లాడుతూ లంచగొండితనానికి ప్రధాన కారణం ఉద్యోగుల అసంతృప్తేనని అన్నారు.

"ఒక పేదవానికి నివాస స్థలం కావాలంటే అతని పిటిషన్ కొన్ని శాఖలగుండా నడవాలి. సంవత్సరాలు గడిచినా ఆ కాగితం పత్తా తెలియదు. ఆఖరుకు మంత్రిగారికి కావాలన్నా ఏ కాగితం ఎక్కడ ఉన్నదో తెలియదు. కాలదోషం పట్టిన కాగితాలు 1950-51 లో ధ్వంసం చేయబడ్డాయని మంత్రిగారే సెలవిచ్చారు." అని శ్రీ నాగిరెడ్డిగారు అన్నప్పుడు మంత్రులకు మహాచిన్నతన మనిపించింది.

కేంద్ర పేకమిషన్ నిర్ణయించిన జీతాలు స్కేళ్ళు కావాలంటున్న యస్ జీవోల న్యాయమైన కోర్కెను వివరిస్తూ ఒకే రాష్ట్రంలో ఒకే హోదాలో వున్నవారలో జీతాల వ్యత్యాసం ఎలా వుందో ఆయన నిరూపించారు.

అప్పర్ డివిజన్ గుమాస్తాకు కేంద్రం యిచ్చే జీతం రూ. 186 లు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే జీతం రూ. 113 లు.

లోయర్ డివిజన్ గుమాస్తాకు కేంద్ర జీతం రూ 112 లు, రాష్ట్ర జీతం రూ 74 లు, జవానుకు కేంద్రజీతం రూ 75 లు, రాష్ట్ర జీతం రూ 41 లు అని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ జవానుకన్నా రాష్ట్ర ప్రభుత్వంలో వున్న లోయర్ డివిజను గుమాస్తాజీతం హీనంగా లేదా అని ఆయన ప్రశ్నించారు.

మంత్రులు ప్రతిదానికీ ఆలోచిస్తున్నాము అని మాత్రమే జవాబిస్తున్నారని, పనులు జరగాలంటే యీ ఆలోచనలను కొంచెం త్వరితం చేయవలసి వుంటుందని శ్రీ నాగిరెడ్డిగారు హెచ్చరించారు.

చర్చకు కోటిరెడ్డిగారు జవాబుచెప్తూ మళ్ళీ అదే పాతపాట "ఆలోచిస్తాం" అనే పాడారు. ఉద్యోగులలో అసంతృప్తిపోతే లంచగొండితనం పోతుందనే విషయాన్ని తామంగీకరించ జాలమన్నారు. జీతాలు హెచ్చుగా తీసుకొనే వారిలో లంచగొండులు లేరా అని ఆయన ప్రశ్నించారు.

"ఎన్నో లంచగొండి ఉదాహరణలున్నాయి. నాకుతెలుసు. కాని ఏం చేస్తాం? దీనిని పోగొట్టేందుకు దీక్షగా ఆలోచిస్తున్నాం!" అని ఆయన అన్నారు. అంటే అలాగ అనంతంగా ఆలోచించడంతప్ప మంత్రులు మరేమీ చేయజాలరు అనే విషయాన్ని మంత్రిగారు వ్యంగ్యంగా కాకపోయినా వ్యంగ్యంగా వెల్లడించారు.

అమెరికన్ అప్పు

కమ్యూనిటీ ప్రాజెక్టు పద్దుపై నేడు ప్రసంగించిన సభ్యులందరూ అమెరికా నుంచి అప్పుతీసుకొని ఈప్రాజెక్టులను నిర్వహిస్తున్నందుకు తీవ్రంగా విమర్శించారు. పాకిస్తానుకు సైనిక సహాయం చేస్తున్న అమెరికానుంచి అప్పు తీసుకోవడం ఘోరం అన్నారు.

అయితే ఇంకా చర్చసాగుతూండగానే సభ రేపటికి వాయిదా పడింది.

చర్చకు మంత్రి సంజీవయ్యగారు ఎంత 'చక్కగా' జవాబిస్తారో రేపు కాని తెలియదు.

ఆంధ్రా గజెట్ తెలుగుప్రచురణ

అందేలాచేయగా ఎపప్రయిస్తామని మంత్రి హామీ

కర్నూలు, మార్చి 18

ఆంధ్రా గెజెట్ తెలుగులో ప్రచురించడానికి ప్రస్తుతం టెక్నికల్‌గా కొన్ని యిబ్బందులున్నాయనీ, క్రమేణా తెలుగులోనే గెజెట్ ప్రచురణ చేయడం ప్రభుత్వాభిమతమని నేడు అసెంబ్లీలో వావిలాల గోపాలకృష్ణయ్యగారి ప్రశ్నకుబదులుగా మంత్రి పట్టాభిరామారావుగారన్నారు. (వి. వి.)

ఈజిప్టు మహిళల నిరశనవ్రతం

ఇంకా కొనసాగుతూనే వుంది

కైరో, మార్చి 17

స్త్రీలకు ఎన్నికలలో పాల్గొనే హక్కు ఉండాలని గత ఆరు దినాలుగా నిరశనవ్రతం సాగిస్తున్న మదామ్ డోరియా షఫీక్, మరి ఎనిమిది మంది మహిళలు తమ నిరశనవ్రతాన్ని కొనసాగించడానికే నిశ్చయించారు.

రానున్న రాజ్యాంగ నిర్ణయసభ ఎన్నికలలో మహిళలకు స్థానాలీయాలని ఒక దరఖాస్తును సానుభూతిపరురాలిద్వారా షఫీక్ ఈజిప్ట్ అధ్యక్షునికి పంపింది. ఇదివరలో నజీబ్ ఈ మేను నిరశనవ్రతం మాని సక్రమ పద్ధతులను అవలంబించాలని కోరాడు.

మహిళా పత్రికా సంపాదకురాలు మురీరా సాబెత్ అనే 52 ఏండ్ల వృద్ధురాలుకూడా నిరశనవ్రతం చేస్తున్నవారిలో ఒకరు. ఆమె కొంచెం బలహీనంగా వుంటట.

చైనాతో బ్రిటిష్ వర్తక ప్రతినిధుల రాయబారాలు

లండన్, మార్చి 17

తూర్పు బెర్లిన్‌లో ఉన్న చైనా వర్తక రాయబారవర్గంతో సంప్రతింపులు జరిపేందుకు కొంతమంది బ్రిటిష్ వర్తక ప్రతినిధులు రెండు, మూడు వారాల్లో వెళ్తున్నారని రోలండ్ బెర్గర్ నేడు ప్రకటించాడు. చైనా, బ్రిటన్ దేశాల మధ్య వర్తకాన్ని పెంచడానికి కృషి చేస్తున్న 'చైనా వర్తక సమితి' అధ్యక్షుడితను.

భారతఫిలిం సమస్యలు

నెహ్రూతో వాసన్ చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 18

భారత ఫిలిం సమాఖ్య అధ్యక్షుడు శ్రీ యస్. యస్. వాసన్ ఈవేళ మధ్యాహ్నం ప్రధాని నెహ్రూను కలుసుకొన్నారు. భారత ఫిలిం పరిశ్రమకు సంబంధించిన కొన్ని సమస్యలను అయన ప్రధాన మంత్రితో చర్చించినట్లు తెలుస్తోంది.

అంతకుముందు శ్రీ వాసన్ సమాచారశాఖ మంత్రి డాక్టర్ కేస్కార్‌ను కలుసుకొని మాట్లాడారు.

భారతఫిలిమ్ సమాఖ్య కార్యవర్గ సమావేశానికి హాజరు కావడానికి గాను శ్రీ వాసన్ శనివారం బొంబాయి పయనమై వెళుతున్నారు.

అంధ్ర శాసనసభలో బడ్జెటు చర్చ:

'కేంద్రప్రభుత్వ జవానుకన్నా రాష్ట్రప్రభుత్వ గుమాస్తా బ్రతుకు కనాకష్టం!'

లంచగొండితనానికి ప్రధాన కారణం ఉద్యోగులలో అసంతృప్తి

[విశాలాంధ్ర విలేఖరి]

కర్నూలు, మార్చి 17

నేడు ఆంధ్ర శాసనసభలో జిల్లాల పరిపాలన పద్దు, కమ్యూనిటీ ప్రాజెక్టుల పద్దుపై సభ్యులు చేసిన విమర్శకు మంత్రులు గాబరాపడ్డారు. జిల్లాపాలన పద్దుపై శ్రీపులుపుల శివయ్య, రిక్కెల నాగిరెడ్డిగార్లు ప్రసంగిస్తూ ప్రభుత్వ శాఖలలో లంచగొండితనం ఎలా మితిమీరి పోతోందో, ఆ లంచగొండి తనానికి కారణాలేమిటో వివరించారు.

శ్రీ పులుపుల వెంకటశివయ్యగారు మాట్లాడుతూ జిల్లాపాలనశాఖ 'క్షణం తీరంలేదు దమ్మిడీపనిలేదు, అన్నట్లునడుస్తోందన్నారు. దీనికు మారుపేరుందను కొన్నిసార్లు అధికారులు రికార్డులే మాయం చేస్తారన్నారు.

ఒకకాగితం క్రిందనుంచికైకి వెళుంచి క్రిందకుతిరిగి దైటుపడడానికివీల్లూపూల్లూ పడుతున్నదన్నారు.

"లంచం ఇస్తేనేకాని 'ఫ' ఫారాలు రాయరు. లంచం దొరుకుతే ఫారాలు ఎన్ని సార్లయినా మారుస్తారు. ఇంతకీ లంచంగొండి నిర్మూలనశాఖ లంచగొండి శాఖగా మారిపోయింది." అని ఆయన అన్నారు. దీనికంతకీ కారణం అధికారులలో అసంతృప్తేనని, దీనిని పోగొట్టనిదే పరిస్థితులు చక్కబడవనీ అయన సూచించారు.

తూర్పుకృష్ణా ఎన్. జి. వోల మెమోరాండం

రాష్ట్ర విభజనానంతరం తూర్పు కృష్ణా జిల్లా ఎన్. జి. వోలు ఆర్థిక మంత్రికి ఒక మెమొరాండం యిచ్చిన విషయాన్ని ప్రస్తావించి, దాని విషయం ఏం చేశారు అని అడిగారు.

తూర్పు కృష్ణా ఎన్.జి.వోల కోర్కెలలో ప్రధానమైన వాటిని ఆయన సభవారికి వినిపించారు. ఆ కోర్కెలివి.

(1) కేంద్ర పే కమిషన్ నిర్ణయించిన జీతాలను అమలు పరచాలి. (2) ధరల పెరుగుదలనుబట్టి కరువు భత్యం మంజూరు చేయాలి. (3) 90 రోజులకు మించి 'ఎర్న్‌డ్ లీవు' వుండరాదనే నిబంధనను తొలగించాలి. (4) కాన్ఫిడెన్షల్ రిపోర్టు పద్ధతిని తొలగించాలి.

ఈ కనీస కోర్కెలను అంగీకరించనిదే పని సక్రమంగా సాగదని ఆయన అన్నారు.

జవానుకన్నా గుమాస్తా బ్రతుక

ఎగువకాల్వ - గండికోట ప్రాజెక్టుల నిర్మాణం

రాయలసీమ అభివృద్ధికపసరం

తాడిపత్రి తా॥ ఎగువకాల్వమహాసభడిమాండు

తాడిపత్రి, మార్చి 16

ఎగువకాల్వ, గండికోట ప్రాజెక్టులను వెంటనే నిర్మించి వెనుకపడివున్న రాయలసీమ ప్రాంతాల అభివృద్ధికి తోడ్పడాలని కోరుతూ తాడిపత్రి తాలూకా తుంగభద్ర ఎగువకాల్వ ద్వితీయ మహాసభ తీర్మానించింది.

ఈ నెల 12 వ తేది తాడిపత్రి తాలూకా పుట్లూరులో తాలూకా రైతు సంఘ ఆధ్వర్యాన తాలూకా తుంగభద్ర ఎగువకాల్వ ద్వితీయ మహాసభ జరిగింది. సభకు జిల్లా రైతుసంఘ అధ్యక్షులు శ్రీ నీలం రాజశేఖరరెడ్డిగారు అధ్యక్షతి వహించారు. 25 గ్రామాల నుండి 112 మంది ప్రతినిధులు వచ్చారు. కడపజిల్లా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ గుజ్జల మల్లారెడ్డిగారు, అనంతపురం జిల్లా రైతు సంఘ సహాయకార్యదర్శి శ్రీ ఓ. రామచంద్రరావుగారు తదితరు ప్రముఖులు మహాసభ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సభను ప్రారంభిస్తూ శ్రీ రామచంద్ర రావుగారు గత సంవత్సరం తాడిపత్రిలో జరిగిన ప్రథమ ఎగువకాల్వమహాసభ ఫలితంగా నేమి, తదువాత పులివెందుల, తాడిపత్రి తాలూకాల్లో సాగిన ప్రజాందోళన ఫలితంగా నేమి తుంగభద్ర ఎగువకాల్వ నీరు తాడిపత్రి పులివెందుల తాలూకాలకందించ వచ్చునని ప్రభుత్వ ప్రతినిధులు అంగీకరిస్తున్నారనీ, తక్షణమే పని ప్రారంభించేటట్టు ప్రభుత్వంపై ప్రజలందరూ ఒత్తిడి చేయవలసిన అవసరమున్నదనీ తెలియజేశారు.

సభాధ్యక్షులు తమ ఉపన్యాసంలో ప్రాజెక్టుల విషయములో ఆంధ్రప్రభుత్వ మనుసరిస్తున్న పాచికేత విధానాన్ని నిరసించారు. ఆంధ్ర రాష్ట్రంలోని 11 జిల్లాలకు సంబంధించిన అన్ని ప్రాజెక్టుల జాబితాలను తయారుచేసి, "ఇందులో మీ ఇష్టం వచ్చిన పంచవర్ష ప్రణాళికలో చేర్చండని" కేంద్రానికిపంపడంలో అర్థంలేదన్నారు. ఎవరెవరు ప్రాజెక్టులను గురించి అడిగినా, ఆ ప్రాజెక్టును సిఫార్సు చేసినామని సమాధాన పరచడానికిదొక మోసపు టెత్తు అని అన్నారు.

శ్రీగుజ్జల మల్లారెడ్డిగారు మాట్లాడ్తూ కడపజిల్లాలో రాయలసీమ ప్రాజెక్టుల నిర్మాణానికై సాగించిన ఆందోళనను వివరించారు. ప్రాజెక్టుల సమస్యను పార్టీ రాజకీయాలతో ముడిపెడుతూన్న కాంగ్రెసు ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా విమర్శించారు. తుంగభద్ర ప్రాజెక్టును గురించి ప్రస్తావిస్తూ శ్రీ మల్లారెడ్డిగారు ఈ ప్రాజెక్టు ప్రారంభించి 8 సంవత్సరాలయినది. కాని దిగువ కాల్వ నిర్మాణం యింకా పూర్తికాలేదు. ఆ కాల్వ క్రింద ఆయకట్టు సాగులోకి రావడానికి 10 ఏండ్లకు పైగా అవుతుందంటున్నారు. యింతవరకూ ఎగువకాల్వ మాటేలేదు. కాని ప్రాజెక్టుల పేరిట కోటాను కోట్ల డబ్బు ఖర్చుపెడుతూన్నారు. నవజీవనాలో బ్రహ్మాండమైన ప్రాజెక్టును 70 రోజులలో పూర్తిచేయగలిగినారంటే అదివీరభంగా సాధ్యమయిందో? అని అన్నారు. తమ అధికారం నిలబెట్టుకోవడ మేలాగా అని సతమతమవుతూన్న ఈ ప్రభుత్వంనుండి మన కోర్కెలను సాధించుకోవడానికి బ్రహ్మాండమైన ప్రజాఉద్యమాన్ని నిర్మించాలి" అంటూ తమ ఉపన్యాసం ముగించారు.

తరువాత శ్రీ వి. రామచంద్రరావుగారు మెకంజీస్కీంలోని "తాడిపత్రి కాల్వ"ను గురించిన వివరాలు సభికులకు తెలియజేస్తూ క్రింది తీర్మానాలను ప్రతిపాదించారు.

తీర్మానాలు

"కరువునుండి తమ్ము శాశ్వతంగా విముక్తి చేయగలిగువకాల్వ, గండికోట మొదలగు రాయలసీమ ప్రాజెక్టులను నిర్మించుకోవచ్చునే ఆశతో సోదరాంధ్రులతోపాటు రాయలసీమ ప్రజలు కూడ పోరాడి ఆంధ్రరాష్ట్రం సాధించినారు.

"కాని రాయలసీమ నేరుతో ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టి ఆంధ్రలో గద్దె ఎక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం డబ్బు లేదనే సాకుతో రాయలసీమ ప్రాజెక్టులను వాయిదా వేస్తున్నారు. ఆచరణలో విఫలమైన అధికారుల లంచం లేనాన్ని ప్రోత్సహిస్తూన్న మధ్యవాణి నిషేధచట్టం రద్దుచేస్తే ఏటా 5 కోట్ల రూపాయలు ఆదాయం వస్తుంది. ఈ ఆదాయాన్ని సంవత్సరాలపాటు రాయలసీమ ప్రాజెక్టులకోసం ప్రత్యేకించవలెననీ, రాయలసీమ కరువునివారణ ఆంధ్ర ప్రభుత్వం తన ప్రథమ కర్తవ్యంగా గుర్తించవలెననీ రైతుసంఘాలు తదితర ప్రజాసంఘాలు ఆందోళన చేస్తున్నవి. ప్రజాభిప్రాయాన్ని కాని తామే నియమించినరామమూర్తి కమిటీ సిఫార్సులను కాని ఖాతరుచేయకుండా మద్యనిషేధ చట్టాన్ని రద్దుచేయనిరాకరిస్తూన్న ఆంధ్ర ప్రభుత్వ ధోరణను ఈ మహాసభ ఖండిస్తున్నది. మద్యపాన నిషేధచట్టం రద్దుచేయకపోతే మన ప్రాజెక్టులనిర్మాణాన్ని వాయిదా వేయడమన్నమాట. ప్రజలకు పన్నులు వేయడమన్నమాట. కాబట్టి వెంటనే ఈ చట్టం రద్దుచేసి అందువల్ల వచ్చే ఆదాయాన్ని ఈప్రాజెక్టుల నిర్మాణానికే కేటాయిస్తూ ఎగువ కాల్వ, గండికోట ప్రాజెక్టులను వెంటనే ప్రారంభించాలని ఈ మహాసభ కోరుతున్నది.

మెకంజీ స్కీము అమలుజరపాలి

"ప్రజల ఆందోళన ఫలితంగా తాడిపత్రి-పులివెందుల తాలూకాలకు మెకంజీస్కీం పథకం ఎక్కువ కాల్వ నీరు అందివ్వవచ్చునని ప్రభుత్వ ప్రతినిధులు అంగీకరిస్తున్నారు. పెన్నానది కడ్డంగా ఉన్నెల్లువద్ద, చిత్రావతికి అడ్డంగా చిల్మకూరావద్ద రెగ్యులేటర్లను నిర్మించి పై ప్రాంతాలకు నీరు పారించేందుకు అవసరమయిన సాంకేతిక పరిశీలనలు మెకంజీ ఏనాడో పూర్తిచేసినాడు. కాబట్టి కాల్వ నిర్మాణంలో జాప్యం చేయకుండా ప్రభుత్వం వెంటనే పని ప్రారంభించాలని 1954-55 సం॥ పెట్టుబడి ఖర్చులలో ఈ ప్రాజెక్టును చేర్చాలని ఈ మహాసభ కోరుతున్నది."

తరువాత, మారుటూరియం ప్రకటించాలని, బంజరు భూములు కూలీలకు పేద రైతులకు పంచాలనీ, ఈ ఏడు శిస్తుల నిలుపుదల ఉత్తర్వు తాలూకా కంపటికీ వర్తింపచేయాలని, పట్టూరు చెర్వు కట్టుకాల్వ మొదలగు మైనర్ ఇరిగేషన్ పనులు ప్రారంభించాలనీ కోరుతూ మరికొన్ని తీర్మానాలు చేసారు.

రాత్రి బహిరంగసభకు 2 వేల మంది ప్రజలు వచ్చారు. శ్రీ నీలం రాజశేఖరరెడ్డి గజ్జల మల్లారెడ్డిగార్లు సభలో ఉపన్యసించారు.

రెడ్డివచ్చి మొదలాడె!

భూసంస్కరణల సమస్యపై రెవిన్యూమంత్రి వాదం

కర్నూలు, మార్చి 18

భూసంస్కరణలను గురించి గతంలో అనేక కమిటీలు నివేదిక లున్నప్పటికి, మరో కొత్త కమిటీవేసి దాని శిఫార్సులను పరిశీలించాలని ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించిందని రెవిన్యూ మంత్రి శ్రీ కోటిరెడ్డిగారు కమ్యూనిస్టుసభ్యుడు గంజి రామారావుగారి ప్రశ్నకు జవాబుగా సెలవిచ్చారు.

శ్రీ వి. శ్రీకృష్ణ. లోగా అనేక కమిటీలు, కాంగ్రెసుతోసహా, నియమించిన్నూ, నివేదికలివ్వడం జరిగిందా?

జవాబు: ఆ వన్నీ వున్నాయి. అయినా మరొకమిటీని వేయాలనే నిర్ణయించాం!

శ్రీ టి. నాగిరెడ్డి: ఆకమిటీ పరిశీలనాంశాలేమిటండీ!

జవాబు: కమిటీని యింకా నియమించలేదు. నియమించినపుడు అంశాలు నిర్ణయిస్తాం.

శ్రీ యం. హనుమంతరావు. ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో 'ఎక్సు పర్టు'ను నియమిస్తున్నానన్నారు. మీరేమో కమిటీ వేస్తున్నానన్నారు. ఈ రెండిటికీ పొందిక ఎక్కడ!

జవాబు. తేడ్పేముంది ఆయన చెప్పినదాంట్లోను, నేను చెప్పేదాంట్లోనూ వైరుధ్యంలేదు. రెండూ ఒకటే! (వి. వి.)

గోదావరి నదీ లోయ ప్రాజెక్టులు

హైద్రాబాద్ శాసనసభలో పబ్లిక్ వర్క్సు మంత్రి వివరణ

హైదరాబాద్, మార్చి 17

హైదరాబాదు బ్లాక్ వర్క్సు శాఖామంత్రి డాక్టరు జి. యస్. మేల్కొటే శాసనసభలో ఒక సభ్యుడడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, గోదావరి నదీ లోయ నీటి పారుదల, జల విద్యుత్ ప్రాజెక్టును గురించి ఈ క్రింది వివరాలు తెలియజేశారు.

గోదావరి నదిపైన ఈ ప్రాజెక్టుకు సంబంధించిన మూడు ఆనకట్టలు నిర్మించబడతాయి. గోదావరిఉపనదులైన కడ్డం, మనేరువాగులకు రెండింటికి ఆనకట్టలు కట్టబడతాయి. మూడు కాలువలు త్రవ్వబడతాయి. ఆ రెండు ఆనకట్టల వద్ద, ఉత్తర దక్షిణ కాలువ ప్రాంతాలలో వివిధచోట్ల జలవిద్యుత్కేంద్రాలు నిర్మించబడతాయి. ఈ ప్రాజెక్టులు నాలుగు దశలలో పూర్తిచేయబడతాయి. అప్పుడు సుమారు 20 లక్షల 50 వేల ఎకరాల భూమి సాగులోకి వస్తుంది. ప్రథమ పంచవర్షప్రణాళికక్రింద కడ్డం ఆనకట్టతో కూడిన ప్రాజెక్టు ప్రాథమికదశ, దానికి సంబంధించిన 48 మైళ్ళ పొడుగు కాలువ పని అమలు జరుగుతున్నది. ఈసందర్భంలో కేంద్ర ప్రభుత్వ సహాయం కోరబడింది. కడ్డం ప్రాజెక్టు పని 1949 జనవరిలో ప్రారంభించబడింది. అనుకొన్న ప్రకారం 1957 లో అది పూర్తిచేయవలసి వుంది. ఆనకట్ట నిర్మాణం దాదాపు పూర్తికావచ్చింది. కాలువపైన పని వడివడిగా సాగిపోతున్నది.

చేనేతసమస్యాపరిష్కారంలో చైనాచూపిన మార్గం

వేటపాలెం సభలో రాష్ట్ర చేనేత సంఘ నాయకుల ప్రసంగాలు

వేటపాలెం, మార్చి 15

చేనేత సమస్యా పరిష్కారానికి చైనాలో జరిగినసంస్కరణల అనుభవాన్ని తీసుకోవాలనీ, వారోత్సవాలు జరిపించుటలో ప్రభుత్వం తీసుకున్న శ్రద్ధను చేనేతకు ధోవతులు చీరలు కేటాయించుటలోను తదితర తక్షణ పరిష్కార మార్గాలుఅవలంబించుటలోను తీసుకోవాలనీ, మొన్నయిచ్చట జరిగిన బహిరంగసభలో రాష్ట్రచేనేత సంఘనాయకులు హెచ్చరించారు.

చేనేత వారోత్సవ సందర్భంలో వేటపాలెం చేనేత సంఘాధ్యక్షుల ఈ సభ జరిగింది.

ఈ సందర్భంలో గడియారస్థంభం వద్ద సభా మండపం, చేనేతవస్త్ర ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. రాష్ట్ర చేనేత సంఘ కార్యదర్శి శ్రీ కె. రాములు వస్త్ర ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం జరిగిన సభకు శ్రీ ఆర్. రాధాకృష్ణమూర్తిగారు అధ్యక్షత వహించారు.

రాష్ట్ర చేనేత సంఘ ఉపాధ్యక్షులు శ్రీ పుత్సెల సత్యనారాయణగారు సభను ప్రారంభించుచూ చేనేత వారోత్సవాల విషయంలో ప్రభుత్వం కనపరచిన శ్రద్ధను, చేనేతకు లోనలు, ధోవతులు కేటాయించటంలో గాని, మిల్లులకు సరఫరా చేయుచున్న రేట్లకు చేనేతకు నూలు సరఫరా చేయుటలోగాని, గవర్నమెంటు తన అవసరాలకు మిలిటరీకి గావలసిన గుడ్డను తీసికొనుటలోగాని ఎట్టి బాధ్యత తీసుకొనుటలేదని విమర్శించారు. ప్రజలపై భారం వేయటాన్ని తీవ్రంగా వివర్శించారు.

చేనేత పరిశ్రమను రక్షించుటకు తీసుకోవలసిన చర్యలను గూర్చి తెలుసుకోవాలంటే మన ప్రక్కనే వున్న పెద్ద దేశమైన చైనా అనుభవాన్ని చూడాలనీ, యీ పరిశ్రమపై అక్కడ 6 కోట్ల మంది ప్రజలు ఆధారపడిజీవించుచున్నారనీ, వారు చేసిన బట్ట ప్రభుత్వమే ఖరీదుచేసి వారికి రక్షణ కలుగజేసిందనీ, ఆ దేశంలోని ప్రజల కొనుగోలుశక్తిని పెంపొందించుటద్వారా చేనేత వారి సమస్యా పరిష్కారమైనదనీ, కొనుగోలుశక్తి పెరగటానికి భూసంస్కరణలు ప్రభావంగా తోడ్పడ్డవనీ తెలియజేశారు.

తరువాత శ్రీతోట హనుమంతరావు బి. ఎ. బి. ఇడి., శ్రీ రాధాకృష్ణమూర్తి బి. ఎ. గార్లు ప్రసంగించారు. చేనేత సొసైటీ ప్రెసిడెంటు శ్రీ జాగాబత్తుని చెంచయ్యగారి వందనాలతో సభ ముగిసింది.

అండమాన్, నికోబార్ దీవుల పర్యటన అంతం రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ఈవేళ మధ్యాహ్నం న్యూఢిల్లీకి చేరుకొన్నారు.

వృత్తి పన్నులనుండి చేనేత పారిశ్రామికుల మినహాయింపు

[o]

మంత్రి వ్యతిరేకతను త్రోసివేసి హైద్రాబాద్ అసెంబ్లీలో అనధికార తీర్మానానికి ఆమోదం

హైద్రాబాద్, మార్చి 17

చేనేత పారిశ్రామికులకు ఇండ్ల పన్ను, వృత్తి పన్ను తగ్గించాలనే సూచనపట్ల పరిశ్రమలశాఖా మంత్రి శ్రీ వినాయకరావు విద్యాలంకార్ వ్యతిరేకత చూపినప్పటికి, ఈ సమస్యపై ప్రతిపక్ష సభ్యుడు ప్రతిపాదించిన తీర్మానాన్ని హైద్రాబాద్ అసెంబ్లీ నేడు ఆమోదించింది.

శ్రీ పెండెం వాసుదేవు (ఫ్రంట్) చేనేత పారిశ్రామిక రక్షణకు తీసుకోవలసిన చర్యలను వివరిస్తూ ఈతీర్మానం ప్రవేశపెట్టారు. శ్రీ కొండా లక్ష్మన్ (కాం) ప్రతిపాదించిన సవరణతోసహా ఆమోదింపబడిన ఈ తీర్మానంలోచేనేత పారిశ్రామికుల రక్షణకు ఈదిగువ చర్యలు తీసుకోవాలని కోరబడింది.

చేనేత బట్టలు, నూలు విషయంలో సహకార సంస్థలకు సంబంధించినంత వరకు అమ్మకం పన్నులు, లంకాయిలు వసూళ్ళు రద్దుచేయాలి. (2) చేనేతపారిశ్రామికులకు ఇండ్లపన్ను, వృత్తిపన్ను వసూలునుండి మినహాయించాలి. (3) చేనేత సహకార సంస్థలకు తగ్గింపు రేట్లకు నూలుసప్లయి. (4) రిజర్వు బ్యాంకునుండి సహకార సంఘాలలోని సభ్యులకు అప్పులిచ్చే అవకాశం. (5) ప్రభుత్వ అవసరాలకు చేనేత, ఖాదీ ఉత్పత్తులను కోనే ఏర్పాటు.

కేంద్రంనుండి రాష్ట్రాలకు యిచ్చే పెన్సునిధి విషయంలో ప్రస్తుతం ఉన్న కోటా విధానాన్ని మార్చాలని కూడా తీర్మానంలో కోరబడింది.

పరిశ్రమల, వాణిజ్యశాఖామంత్రి శ్రీ వినాయక్ విద్యాలంకార్ తీర్మానంపై ప్రసంగించుతూ వ్యక్తిగతంగా చేనేత పారిశ్రామికులకు అప్పులివ్వటం సాధ్యం కాదన్నారు. ప్రభుత్వఅవసరాలకు చేనేతబట్టకొనే విషయంలో ఇప్పటికప్పుడే సముచిత నిర్ణయం చేయబడింపన్నారు.

చేనేత పారిశ్రామికులకు వృత్తి పన్ను, ఇండ్లపన్ను మినహాయించాలనే సూచనను ఈ విద్యాలంకార్ వ్యతిరేకించుతూ చేనేత పారిశ్రామికులకు యిట్టి మినహాయింపు అంగీకరిస్తే ఇంకా అనేకమంది ఇదేవిధంగా కోరడానికి తయారవుతారని అన్నారు. పెన్సునిధి నుండి హైద్రాబాద్ రాష్ట్రంలో ఇంతవరకు 12½ లక్షలు ఖర్చు చేయబడినట్లు తెల్పారు.

డీన్‌బీన్‌పూ సంరక్షణకు ఫ్రెంచి తాపత్రయం

సైగాన్, మార్చి 17

ఫ్రెంచి సైన్యాలు డీన్‌బీన్‌పూను సంరక్షించేందుకు 700 మందిని గాలి గుమ్మటాలద్వారా దింపినట్లు ఫ్రెంచి సేనాధిపతులు నేడు ప్రకటించారు. వియత్‌మిన్ సేనలు అగ్నివర్షం కురిపించుతున్నా, ఈకార్యక్రమం జయప్రదంగా జరిగిందట.

డీన్ బీన్ పూ నగరానికి ఉత్తరంగానూ పడమరగానూ వియత్ మిన్ సేనలు క్రిమ్మకొని వస్తున్నాయి.

ఫ్రెంచివారు తమకున్న విమానబలాన్నంతా ఈ సంకుల సమరంలో ఉపయోగించారని తెలుస్తుంది. వియత్ మిన్ సేనలు సుమారు 40 వేల మంది ఇక్కడ యుద్ధం చేస్తున్నట్లు తెలుస్తుంది.

డీన్ బీన్ పూపైన మోర్టార్లతోను, 105 మిలీమీటర్ల ఫిరంగులతోను వియత్‌మిన్ సేనలు అగ్నివర్షం కురిపించుతున్నాయి. గత రెండుదినాలుగా శతఘ్నులతో మాత్రమే యుద్ధం జరుగుతోంది.

ఫ్రెంచి విమానాలు బాంబులు వర్షం కురిపించుతూనే వున్నాయి.

డీన్ బీన్ పూలోని ఫ్రెంచి ఉపసేనాధిపతి కర్నల్ గాచెల్, మరియిద్దరు మేజర్లు, ఎనిమిదిమంది కెప్టెన్‌లు నష్టపడినవారిలో వున్నారని వియత్‌మిన్ రేడియో ప్రకటించింది. అయితే మీరు గాయపడ్డారో, చనిపోయారో తెలియజేయలేదు.

టోంకింగ్ మైదానంలో గెరిల్లాలు తమ కార్యకలాపాలు తీవ్రతరం చేస్తున్నారని కూడా ఈ రేడియో ప్రకటించింది. అనేక దూరరంగాలలో తమ సైన్యాలు యుద్ధంలో చిక్కుకున్న సమయంలో, టోంకింగ్ విమానాశ్రయంలోని విమానాలను గెరిల్లాలు నాశనం చేయడం ఫ్రెంచిసేనలను ఇరకాటంలో పెట్టినదని ఈ రేడియో ప్రకటించింది.

100 ఫ్రెంచి సాయుధ శకటాలను, లారీలను గత 15 రోజులలో నాశనం చేశామనికూడా వియత్‌మిన్ రేడియో ప్రకటించింది.

భారత ఇంజనీర్ల చైనా పయనం

ప్రాజెక్టుల పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 15

కేంద్ర జలవిద్యుత్ కమీషన్ అధ్యక్షులు శ్రీ కున్వార్‌సేన్, డిప్లొమా ఇంజనీరు శ్రీ కె. ఎల్. రావుగారు మరొకరూ కలసి ఏప్రియల్ 11 వ తేదీన చైనాకు వెళ్ళనున్నారని తెలుస్తోంది.

చైనాలో ప్రాజెక్టులను ఎలా నిర్మిస్తున్నారో, ముఖ్యంగా ఏటేటా దేశానికి, ప్రజలకు సంక్షోభం తెచ్చిపెడుతున్న హువాంహోనదిపై ప్రాజెక్టును ఎలా నిర్మించారో తెల్సుకోవడం ఈ ప్రతినిధివర్గంయొక్క ముఖ్యఉద్దేశమని తెలుస్తోంది. (వి. వి.)

గోకవరం ఫిర్కా

బంజరు రైతులపై అధిక పెనాల్టీలు

రద్దు చేయాలని ప్రజాందోళన

గోకవరం, మార్చి 16

తూర్పుగోదావరి జిల్లా గోకవరం ఫిర్కాలో నున్న రిజర్వు బంజరు భూములు, మెరకవేసి నీరు నిలవక అనేక సంవత్సరాలుగా నిరుపయోగంగానున్న పి. డబ్ల్యు. డి. చెరువులను ఆప్రాంతాల హరిజనులు, పేదరైతులు అనేక సంవత్సరాలనుండి సాగుచేసికొంటున్నారు.

స్థానిక భూస్వాముల వత్తిడికిలోంగి స్థానిక అధికారులు యీ భూములు సాగుచేస్తున్నవారిపై అధిక పెనాల్టీలు విధించడంగూడా జరిగింది.

ఈఅధిక పెనాల్టీలు ఇచ్చుకోలేని పేదరైతులు-హరిజనులు 1952 సంవత్సరంలో జిల్లాకలెక్టరువద్దకు రాయబారం వెళ్ళిపెనాల్టీలరద్దుచేయించ వలసిందిగా కోరారు. దానిపైకి కలెక్టరు ఆభూములు స్వయంగా పరీక్షించి ఆభూములపై అధికపెనాల్టీలు విధించడం అన్యాయమని అభిప్రాయపడి పెనాల్టీలు తగ్గించబడతాయని తెలియజేసారు. తదుపరి ఆ భూములు తనిఖీ చేసిన పి. డబ్ల్యు. డి. ఇంజనీరు కూడా కలెక్టరుగారి అభిప్రాయంతో యేకీభవించారు.

కాని ఈ సంవత్సరం రాజమండ్రి తాలూకా ఆఫీసులో జరిగిన జమాబందికి గోకవరం ఫిర్కానుండి బంజరు సాగు చేస్తున్న పేద రైతులు, హరిజనులు సుమారు 200 మంది వెళ్లి అధిక పెనాల్టీలు రద్దు చేయాలని కోరుతూ జమాబంది ఆఫీసరుకు పిటీషన్లు యిచ్చుకున్నారు. జమాబంది అధికారి పిటిషన్లను గురించి విచారించకుండానే 15, 20 రెట్లు అధిక పెనాల్టీలు విధించడం జరిగింది.

లోగడ సంవత్సరాలలో అనావృష్టి వల్ల, యీ సంవత్సరం అతివృష్టివల్ల పంటలు పాడై కరువుతో కుమిలిపోతున్న రైతాంగం ఈ అధిక పెనాల్టీలను రద్దు చేయాలని కోరుతూ ఆంధ్ర మంత్రులకు, స్థానిక శాసన సభ్యులకు, ప్రతిపక్ష నాయకులకు, జిల్లాకలెక్టరుకు మొన్నను టెలిగ్రాములు పంపారు.

ఈ సందర్భంలో గోకవరం ఫిర్కా బంజరు భూముల సాగుదార్లు ప్రభుత్వం వద్దకు రాయబారంవెళ్ళి మెమొరాండం సమర్పించడానికి కృషి చేస్తున్నారు. (వి. వి.)

తణుకులో మరొక మోటారు కార్మికుని అక్రమ అరెస్టు

తణుకు, మార్చి 18

తణుకు మోటారు స్టాండింగులో తనపని తాను నిర్వర్తించుకుంటూ ఉన్న మోటారు కార్మికుడు శ్రీ చిలికి రాములుగార్ని మోటార్లు యజమానుల సంఘనాయకుని ప్రోద్బలంతో తణుకు పోలీసులు అరెస్టుచేసి, రిమాండు నందుంచారు. వెంటనే, యీతని యిల్లు కూడా సోదాచేశారు. యింటిలో అభ్యంతర కరమైన వేవీ దొరక్కపోయినా రిమాండులో పెట్టడం జరిగింది. యిదేమి అని ప్రశ్నిస్తే, యానిడ్ కేసులో యీతనికి కూడా సంబంధం ఉన్నదనే కారణంచే అరెస్టు చేశామని జవాబిచ్చారు. చిలికి రాములు తన తమ్ముని పెండ్లి సందర్భంలో నిమగ్నమై యుండటం చూసి, యజమానులు, యితనిని అరెస్టుచేసి నట్లయితే లొంగివస్తాడనే దురుద్దేశంతో యీ విధంగా చేయించినట్లు తెలుస్తున్నది; యీ అక్రమ అరెస్టుపట్ల ప్రజలు చాలా ఆశ్చర్యం ప్రకటిస్తున్నారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చదగు ప్రాజెక్టులు

పార్లమెంటు సభ్యులతో శ్రీ నందా సంప్రతింపులు

న్యూఢిల్లీ, మార్చి 15

దేశంలో ప్రాజెక్టుల అవసరాలను తెలుసుకొని, వాటిని ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చేనిమిత్తం వివిధ రాష్ట్రాలనుంచి వచ్చిన పార్లమెంటు సభ్యులతో ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ నందా సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు.

దేశంలో రాష్ట్రాలన్నింటినీ 4 గ్రూపుల క్రింద విభజించారు. ఒక్కొక్క గ్రూపు రాష్ట్రాల నుంచి వచ్చిన పార్లమెంటు సభ్యులతో ఒక్కొక్క రోజున నందా కలుసుకొని వారివారి రాష్ట్రాల్లోని ప్రాజెక్టుల అవసరాలను గూర్చి తెలుసుకొంటారు. (వి. వి.)

రేడియో

విజయవాడ: (357.1 మీటర్లలో) ఉదయము: 6-55 స్వాగతం; 7-0 (తె. వా.); 7-15 ఉదయ గానం; 7-30 పిల్లలకు 8-0 (ఆం. వా); 1-0 మద్రాసు వలె; 1-30 గీత్; 1-40 (హిం. వా); 1-50 (తె. వా.); 4-0 'బొమ్మరిల్లు'; 5-30 వేణువు; 6-0 గీతావళి; 6-20 జూతికారాయ్; 6-30 గ్రామసీమ; 7-0 (తె. వా.); 7-15 గ్రామసీమ; 7-45 గీతావళి; 8-0 వయొలిన్; 9-0 (ఆం. వా); 9-15 రసయు - సాహిత్య కార్యక్రమము; 9-30 సమాప్తి.

మార్చి 21 ఆదివారం

మద్రాస్(బి): (270.3 మీటర్లలో) ఉదయము: 6-55 స్వాతము 7-0 (తె. వా.); 8-0 (ఆం. వా.); 8-30 ఉదయగానము; 1-0 గీత్, 1-30 (ఆం. వా); 1-40 టి. వి. రత్నం; 1-50 (తె. వా.); 2-0 వేణువు; 2-15 ఆటవిడుపు; 4-0 గీతమాలిక; 6-15 వీణ, బీక్; 6-30 గ్రామసీమ; 7-0 (తె. వా.); 7-15 గ్రామసీమ; 7-30 సంధ్యాగానము; 7-45 శ్రోతల పరిచయం; 9-0 (ఆం. వా); 9-15 'రసయి'; 9-45 జంత్రసమ్మేళనం; 10-0 కల్పలత; 10-30 సమాప్తి.

హైద్రాబాద్: (411.0 మీటర్లలో) ఉదయము: 6-55 సుప్రభాత్; 7-0 (తె. వా.); 7-45 తుమ్రీ; ఘజల్; 8-0 (ఆం. వా.); 8-15 (హిం. వా.), 8-30 గాత్రసంగీతము; 9-0 ఆహ్వాన బచ్చో; 9-45 బాలవినోదం; 10-30 గీతావళి; 12-30 భజన్; 12-50 (మ. వా.); 1-0 గాత్రసంగీతం; 1-30 వెలుగునీడలు; 1-50 (తె. వా.); 6-0 మ. కార్యక్రమము; 6-30 హోలీకేగానే; 6-40 స్థానిక ప్రకటనలు; 6-45 గ్రామసీమ; 7-0 (తె. వా.); 7-15 గ్రామసీమ; 7-45 (క. వా.); 9-0 (ఆ. వా.); 9-15 (ఉ. వా.); 9-30 గీతావళి; 10-0 గాత్రసంగీతము; 10-30 సమాప్తి.

బంజరుభూముల పంపకం

బిల్లు అవసరమని ప. గో. జిల్లా వ్యవసాయ కూలీసంఘం తీర్మానం

తాడేపల్లిగూడెం, మార్చి 16

పశ్చిమగోదావరి జిల్లా వ్యవసాయ కూలీసంఘ కార్యవర్గ సమావేశం మొన్నను ఇక్కడ జరిగింది. పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. సుబ్బారావుగారు సభకు అధ్యక్షత వహించారు.

ఈనాడు వ్యవసాయకూలీల నెదుర్కొంటున్న వివిధ సమస్యలపై సమగ్రంగా చర్చించి దిగువ తీర్మానాలు ఆమోదించారు.

బంజరు భూములు పేదలకు పంచాలని ఆంధ్ర శాసనసభ ఆమోదించిన తీర్మానం మేరకు ఆంధ్ర ప్రభుత్వం వెంటనే బిల్లు తీసుకురావాలనికోరుతూ తీర్మానించారు.

నర్సాపురం ప్రాంతంలో అమలులోనున్న 144 వస్సెన్‌ను వెంటనే రద్దు చేయాలనీ, రాజధానిలో మార్చి 20 న జరిగే రైతు - కూలీ యాత్రలో కూలీలు అధికంగా పాల్గొనాలనీ, కోరుతూ మరికొన్ని తీర్మానాలు ఆమోదించారు.

సభ్యత్వం గడువు తీరిన రాజ్యసభ సభ్యులు

డాక్టర్ రాధాకృష్ణ, నెహ్రూల శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, మార్చి 18

రాజ్యసభలో సభ్యత్వ గడువు ముగిసి ఇక సభకు మళ్ళా హాజరుకాని సభ్యులకు నేడుసభాధ్యక్షులు డాక్టరు రాధాకృష్ణ శుభాకాంక్షలను తెలియజేశారు.

భారత రాజ్యాంగంలోని "రొటేషన్ విధానం" ప్రకారం వచ్చే ఏప్రిల్ 2 వ తేదీనాటికి 70 మంది సభ్యుల సభ్యత్వాలు రద్దవుతాయి.

సభ్యత్వం రద్దుకాబడి విరమించుతున్న సభ్యులకు ప్రధాని నెహ్రూ కూడా తన శుభాకాంక్షలను తెలిపారు.

ఈ సందర్భంలో డాక్టర్ రాధాకృష్ణ మాట్లాడుతూ రాజ్యసభలోని చర్చలు చాలవరకు ఉన్నతదశలో జరిగాయాని తెలిపారు.

ప్రజాసేవ చేయడానికి పార్లమెంటు సభ్యత్వం ఒక్కటే మార్గం కాదన్నారు. దేశంకోసం మరణించడానికి ఒకేమార్గం కలగుగాని, దేశానికి సేవచేయడానికి అనేకమార్గాలు కలవన్నారు. మరల సభకు ఎన్నుకోబడని సభ్యులు అనేక మార్గాలద్వారా దేశసేవ చేయవచ్చునన్నారు.

సికింద్రాబాద్ బట్టలమిల్లువివాదం

హైద్రాబాద్, మార్చి 16

సికింద్రాబాద్ బట్టలమిల్లు కార్మికులపై జరిగిన లాఠీ ఛార్జీకి నిరసనగా అసెంబ్లీలో ప్రతిపక్షం వాకౌటు చేయటంతో ఈసమస్యపై ప్రజాదృష్టిఅంతా కేంద్రీకరించబడింది.

ఈ బట్టలమిల్లు మూసివేసి 2 నెలలు కావస్తున్నది. ఫలితంగా 17 వందల మంది కార్మికులు నిరుద్యోగం ఆకలి మంటలతో అలమటిస్తున్నారు.

యజమాని మరణించటం వలన ఈ మిల్లును తాము నడిపించలేమని యజమాని కుటుంబం వారు మిల్లును మూసివేసినట్లు చెబుతున్నారు. కేంద్ర లేబరు ట్రిబ్యూనల్ తీర్పుకు వ్యతిరేకంగా మిల్లును ఈ విధంగా మూసివేశారని, మిల్లును ప్రభుత్వం వెంటనే తెరపించాలని కార్మికులు నిరంతరాందోళన సాగిస్తున్నారు. వివిధ రాజకీయ పార్టీలవారు ఇదే కోరుతూవచ్చారు. కాని ప్రభుత్వం ఇంతవరకు ఈ విషయంలో ఎట్టి చర్య తీసుకోలేదు; సరికదా కార్మికులపై నిర్బంధవిధానంప్రయోగించడానికి వెనుదీయలేదు.

అఖిల హైద్రాబాద్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఈ వివాదం సందర్భములో ప్రభుత్వం జోక్యం కల్పించుకోవలసిందని కోరుతూ ఈ దిగువ సూచనలు చేసింది.

మిల్లును ప్రభుత్వం వెంటనేస్వాధీనపరచుకోవాలి. వరంగల్, నాందేడ్‌లలోని బట్టలమిల్లుల వలెనే ప్రభుత్వ యాజమాన్యాన మిల్లులను నడిపించాలి.

హైద్రాబాద్ కాంగ్రెసు ప్రభుత్వం ఈ సమస్యలను పెడచెవిని బెట్టిన విషయం విదితమే. (వి. వి

'దేశంలో జనాభా పెరుగుదలకు తగినట్లు ఆహారోత్పత్తిసాధ్యం'

సంతాన నిరోధ తీర్మానంపై మాట్లాడుతూ ప్రజాసభలో చెలికాని రామారావుగారి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, మార్చి 18

ప్లానింగ్ కమిషన్ సిఫార్సుల ప్రకారం సంతాన నిరోధ పద్ధతులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఏర్పాటులు తీసుకోవాలని సూచిస్తూ డాక్టర్ ఛోయిత్‌రామ్ గిద్వానీ ప్రతిపాదించిన అనధికారతీర్మానంపై నేడు ప్రజాసభలో చర్చ జరిగింది.

ప్రభుత్వం తనకు సాధ్యమైనంతా చేస్తున్నదని ఆరోగ్యశాఖ మంత్రిణి శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ హామీ ఇచ్చిన మీదట డాక్టర్ గిద్వానీ తన తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు.

చర్చలో పాల్గొన్నవారిలో అనేకమంది సంతాన నిరోధాన్ని బలపరిచారు. అయితే అందుకు అవలంబించవలసిన పద్ధతులపై విభిన్నాభిప్రాయాలు వెలిబుచ్చబడ్డాయి. పెద్ద కుటుంబాల తండ్రుల సంతానోత్పత్తి శక్తిని తీసివేయడాన్ని డాక్టర్ గిద్వానీ సూచించగా, ఇంద్రియనిగ్రహం, బాలికల వివాహ వయస్సును పెంచడం, ఆర్జించే వరకూ వివాహమాడనని ప్రతియువకుని పద్దనుంచీ వాగ్దానం తీసుకోవడం మున్నగు పద్ధతులను రాజకుమారి అమృతకౌర్ సూచించారు. సంతాన నిరోధానికి కృత్రిమ సాధనాల ఉపయోగంపై కూడా నిషేధంలేదని, వాటిని గురించి తెలుసుకోవాలంటే అందుకు అవకాశం కలిగించబడుతుందని ఆమె చెప్పారు. అయితే ప్రభుత్వమే ఈ సాధనాలు సప్లయి చేయదన్నారు.

ప్రస్తుతం ఉపయోగించబడుతున్న సాధనాలనేకం ఆరోగ్యం చెడగొట్టేవిగా వున్నవని, ప్రభుత్వం ఈ విషయంలో సర్వే సాగించదలచిందనీ ఆమె తెలియజేశారు.

డాక్టర్ గిద్వానీ తీర్మానంపై నేడు రెండు గంటలపాటు చర్చ జరిగింది. డాక్టర్ గిద్వానీ మాట్లాడుతూ, 1981కి ఇండియాలో 52 కోట్ల జనాభా వుంటుందని అంచనావేయబడిందనీ, ఈ పద్ధతిలో ఏటా 8 లక్షల టన్నుల ఆహారం అవసరం అవసరమవుతుందని చెప్పారు. ప్రస్తుత పద్ధతిలో జనాభా పెరుగుదలను సాగనిస్తే, దేశ ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్న మవుతుందన్నారు. ప్రజలకు సంతాన నిరోధ పద్ధతులపై విజ్ఞానం కలిగించడానికి అవసరమయ్యే చర్యలపై సలహా ఇచ్చేందుకు పార్లమెంటు సభ్యులతో ఒక కమిటీ నియమించాలన్నారు.

డాక్టర్ చెలికాని రామారావు (కమ్యూనిస్టు - ఆంధ్ర) గారు మాట్లాడుతూ, ప్రజలకు సరియైన విజ్ఞానం అందించి, వారు స్వయం నిగ్రహ పద్ధతులను అవలంబించినట్లయితే, కొద్దికాలంలోనే సంతాన నిరోధంలో మనదేశం ముందుకు పోగలుగుతుందన్నారు. ఈ సమస్యపై ప్రజలకు సలహా ఇవ్వడానికి ఒక శిక్షణ కేంద్రం స్థాపించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.

కృత్రిమ సంతాన నిరోధ సాధనాలను వ్యతిరేకించుతూ, "ఈవిషయంలో పాశ్చాత్య రాజ్యాలు అవలంబించిన పద్ధతులు అనుసరించమని నేను ప్రజలకు ఎన్నడూ సలహా ఇవ్వను" అన్నారు.

"జనాభా సమస్యతో మనం అనవసరంగా గాభరాపడరాదు. మనం ధైర్యంతో దానిని ఎదుర్కోవాలి. ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచడానికి శాయశక్తులా కృషి చేయాలి. ఈ సమస్యను ఖర్చులేకుండా సహజమైన పద్ధతిలో పరిష్కరించడానికి దోహదమిచ్చే సాంఘిక సంస్కరణలను ప్రవేశపెట్టి ప్రయత్నించాలి."

ప్రభుత్వం ఈ విషయంలో సాధ్యమైనంత కృషి చేస్తున్నదని అమృతకౌర్ హామీఇచ్చిన మీదట డాక్టర్ గిద్వానీ తన తీర్మానాన్ని ఉపసంహరించుకొన్నారు.

అయితే అసలు ఈ దుస్థితికి కారణం సంపదను, ఉత్పత్తినిసక్రమంగా పంపక పోవడమే. దేశంలో నేడున్న పెట్టుబడిదారీ, ఫ్యూడల్ వ్యవస్థే అసలు జబ్బు. ఈ వ్యవస్థను నిర్మూలించడమే ఈ జబ్బుకు సరియైన చికిత్స.

తప్పుడు వాదనలు

ఇక జనాభాకు తగినంత ఆహారం లేదన్నవాదనను తీసుకుందాం. ఇదిఅర్థం లేనివాదన. ఈనాడు వ్యవసాయానికి వీలైనభూమిలో మూడింట రెండువంతులు మాత్రమే సాగుచేయబడుతున్నది. ఈభూమినంతా సాగులోకి తెచ్చినపుడు, నదీలోయ ప్రాజెక్టులను నిర్మించినపుడు, వ్యవసాయ పద్ధతులు అభివృద్ధి చెందినపుడు, ప్రజలకు కావలసినంత ఆహారం వుంటుంది.

శాస్త్రీయ దృక్పథంతో సమస్యను పరిశీలించినపుడు, ప్రజలశరీరాలలోనేడు ప్రొటీన్ పదార్థం తక్కువగావుంది. వారికి సరియైన ఆహారంఇస్తే ప్రొటీన్ పదార్థం పెరుగుతుంది. అప్పుడు లివర్ కూడా బలపడుతుంది. తత్ఫలితంగా, సంతానోత్పత్తిశక్తి తగ్గిపోతుంది."

శ్రీమతి ఇలాపాల్ చౌదరి (కాంగ్రెస్ - బెంగాల్) మాట్లాడుతూ, సంతానోత్పత్తి నిరోధంపై ప్రజలకు సరియైన సలహా అవసరమని, తప్పుడు ప్రకటనలనుమాని ప్రజలు మోసపోయి ఆరోగ్యం చెడగొట్టుకోకుండా డాక్టర్లు, తదితరులు అమాయకులైనవారికి సహాయపడాలని కోరారు.

ప్రొఫెసర్ మాత్యూ (కాంగ్రెసు-కేరళ) ఈ సమస్యకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా "మన కృషిని తప్పుదారిపట్టిస్తున్నామేమో!' అన్నారు.

శ్రీ కె. యస్. రాఘవాచారి(ప్ర.సో. ఆంధ్ర) ఇంద్రియ నిగ్రహం సంతాన నిరోధానికి సరియైన మార్గమన్నారు. శ్రీ కొత్త రఘురామయ్య (కాంగ్రెస్ - ఆంధ్ర) డాక్టర్ గిద్వానీ తీర్మానాన్ని బలపరిచారు.

డాక్టర్ టేక్‌సంద్ (కాంగ్రెసు-పంజాబ్) మాట్లాడుతూ, జనాభా నరికిట్టకపోతే, మూక ఉమ్మడి ఆత్మహత్యలు జరుగుతాయన్నారు. శ్రీమతి ఉమా నెహ్రూ, శ్రీమతి అనసూయా బాయ్ కాలే కూడా తీర్మానాన్ని సమర్థిస్తూ మాట్లాడారు.

మంత్రి ప్రసంగం

ఆరోగ్యశాఖా మంత్రిణి రాజకుమారి అమృతకౌర్ మాట్లాడుతూ, ప్రజలకు సరియైన విజ్ఞానం అందించి, వారు స్వయం నిగ్రహ పద్ధతులను అవలంబించినట్లయితే, కొద్దికాలంలోనే సంతాన నిరోధంలో మనదేశం ముందుకు పోగలుగుతుందన్నారు. ఈ సమస్యపై ప్రజలకు సలహా ఇవ్వడానికి ఒక శిక్షణ కేంద్రం స్థాపించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.

కృత్రిమ సంతాన నిరోధ సాధనాలను వ్యతిరేకించుతూ, "ఈవిషయంలో పాశ్చాత్య రాజ్యాలు అవలంబించిన పద్ధతులు అనుసరించమని నేను ప్రజలకు ఎన్నడూ సలహా ఇవ్వను" అన్నారు.

"జనాభా సమస్యతో మనం అనవసరంగా గాభరాపడరాదు. మనం ధైర్యంతో దానిని ఎదుర్కోవాలి. ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచడానికి శాయశక్తులా కృషి చేయాలి. ఈ సమస్యను ఖర్చులేకుండా సహజమైన పద్ధతిలో పరిష్కరించడానికి దోహదమిచ్చే సాంఘిక సంస్కరణలను ప్రవేశపెట్టి ప్రయత్నించాలి."

ప్రభుత్వం ఈ విషయంలో సాధ్యమైనంత కృషి చేస్తున్నదని అమృతకౌర్ హామీఇచ్చిన మీదట డాక్టర్ గిద్వానీ తన తీర్మానాన్ని ఉపసంహరించుకొన్నారు.

బజారు ధరలు

విజయవాడ, మార్చి 19
(మధ్యాహ్నం గ.3-0)

బంగారం ధరలు

	రు.	అ.	పై
మేలిమి : పాట్లా	89	10	0
మూసా	89	0	0
నవరసు	59	0	0
వెండి : 100 తులములు	166	0	0
1 తులము	1	11	0

ధాన్యం ధరలు

24 నెంబరు	24	8	0
వంకసన్నాలు	21	12	0
12 నెంబరు	20	14	0
అక్కుళ్ళు	20	8	0
కుసుమ	20	4	0
కొణామణి	20	4	0

బియ్యం ధరలు

24 నెంబరు	57	0	0
వంకసన్నాలు	51	0	0
12 నెంబరు	46	8	0
అక్కుళ్ళు	45	12	0
కుసుమ	45	8	0
కొణామణి	45	8	0

అపరాల ధరలు

పేరుతవగపప్పు 177 పౌనులు	57	8	0
,, నూనె మణుగు	15	0	0
,, కేక్ 160 పౌనులు	15	4	0
,, మడ్డిపిండి 160 ,,	17	0	0
కొబ్బరికాయ 1,000(అమలా)	158	0	0
పొలకొల్లువి ,,	154	0	0
పసుపు పుట్టి	205	0	0
సంచులు 100	97	0	0

స్వామీసీతారాం పరిస్థితి

గుంటూరు, మార్చి 18

స్వామీ సీతారాం పరిస్థితి నానాటికీ దిగజారి పోతోందని, ఆయన ఇప్పుడు ఎవరినీ గుర్తు పట్టలేక పోతున్నారని డాక్టరు ఆమంచర్ల చలపతిరావుగారంటున్నారు. ప్రొఫెసర్ ఉపదేశీక్ష విరమించవలసిందిగా ఆయనను రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ఒక్కరే కాకుండా హిమాచల్ ప్రదేశ్ లెఫ్టినెంటు గవర్నరు శ్రీ సంతానం కూడా నిన్న నొక్కి చెబుతూ టెలిగ్రామ్ పంపారు.

రాజస్థాన్ మంత్రి శ్రీ అమృతలాల్ యాదవ్ రాజీనామా ఇచ్చినట్లు తెలుస్తున్నది.

ప్రత్యేక వివాహాల బిల్లు

సెలక్టు కమిటీ నివేదిక పార్లమెంటుకు సమర్పణ

న్యూఢిల్లీ, మార్చి 18

ప్రత్యేక వివాహాలపై సంయుక్త సెలక్టు కమిటీ పార్లమెంటుకు నేడు రిపోర్టు సమర్పించింది. ఇందులో దత్తతకు చెందిన రెండు క్లాజులు తీసివేయబడ్డాయి.

ఒక క్లాజుప్రకారం, ప్రత్యేక వివాహాల చట్టంక్రింద వివాహం చేసుకున్నవారు దత్తత చేసుకోడానికి వీలు లేదు. రెండవ క్లాజుప్రకారం యీ చట్టంక్రింద వివాహం చేసుకున్నవారి తల్లిదండ్రులకు మరొకరు కొడుకు లేకపోతే, వారు దత్తత చేసుకోవచ్చు. ఈ రెండుక్లాజులు ఇప్పుడు తొలగించబడ్డాయి.

ఒక స్త్రీగాని, పురుషుడుగాని ఎవరెవరిని వివాహం చేసుకోడానికి వీలులేదో షెడ్యూలులో పేర్కొనబడింది. రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన కొన్ని క్లాజులలో స్వల్ప మార్పులు చేయబడ్డాయి.

మరొకపద్ధతిలో వివాహం జరిగిన తల్లి దండ్రులు ఈ చట్టం క్రింద వారి వివాహం రిజిస్టర్ చేయించుకుంటే, వారికి ఎప్పుడు సంతానం కలిగివున్నా వారు సక్రమ సంతానంగానే పరిగణించబడుతారు. ఆ క్లాజును సెలక్టు కమిటీ కొత్తగా చేర్చింది.

ఈ రిపోర్టుతో విభిన్నాభిప్రాయం వెలిబుచ్చుతూ 12 మంది ప్రత్యేక నివేదికలు సమర్పించారు.

అవిభక్త కుటుంబంలో భాగస్వామి ఈ చట్టం క్రింద పెండ్లి చేసుకుంటే, తన కుటుంబం నుంచి విడిపోయినట్లే అవుతుందని బిల్లు తెలుపుతున్నది. ఈ క్లాజును శ్రీమతి రేణూ చక్రవర్తి, సుచేతా కృపలానీ, కె. పి. దామోదర మీనన్, శ్రీమతి సుషమా సేన్, ఆర్. పి నిస్సాగారలు వ్యతిరేకించారు.

విభిన్నకులాలకు చెందిన వారి వివాహాల విషయంలో, విడాకుల విషయంలోబిల్లులోని క్లాజులు పాతకాలపు ధోరణిని ప్రదర్శిస్తున్నాయని శ్రీమతి వైలెట్ అల్వా, వి. కె. ధగే, కోటం రాజు రామారావుగారలు పేర్కొన్నారు.

ప్రభుత్వ వైద్యశాఖలో పెచ్చుపెరిగే అవినీతి

ఆంధ్ర శాసనసభలో కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ ముళ్ళపూడి వీరభద్రంగారి నిశితవిమర్శ

[విశాలాంధ్ర విలేఖరి]

కర్నూలు, మార్చి 19

నేడు ఆంధ్ర శాసనసభలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ముళ్ళపూడి వీరభద్రంగారు వైద్యశాఖ పద్దుపై ప్రసంగిస్తూ ఆ శాఖలో అవినీతి నానాటికీ ఎలా పెచ్చు పెరుగుతున్నదో నిరూపించడానికి అనేక ఉదాహరణలను పేర్కొన్నారు.

ఆయన దాదాపు 35 నిముషాలసేపు ప్రసంగించారు.

ఈ పద్దుపై చర్చ మొదలగుటకు ముందు నిన్నటి సభ చర్చించి విడిచిపెట్టిన సహకారశాఖ పద్దుపై సభ్యులు ప్రసంగించారు. చర్చకు మంత్రి సంజీవయ్యగారు సమాధానం ఇచ్చినమీదట సభ వారు పద్దును ఆమోదించారు.

ఆ తర్వాత మంత్రి సంజీవయ్యగారే వైద్యశాఖ పద్దునుకూడా ప్రతిపాదించారు. విశాఖపట్నంలోని ఆంధ్ర వైద్యకళాశాలలో నూరుమంది విద్యార్థులకు వసతి కల్పించడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన ప్రకటించారు. గుంటూరు వైద్యకళాశాలలో మూడు సంవత్సరాల శిక్షణ తరగతులను ప్రారంభిస్తామన్నారు. విశాఖ గుంటూరు ఆస్పత్రుల అభివృద్ధికి ఉత్తర్వులు పంపించామన్నారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ముళ్ళపూడి వీరభద్రంగారు ఈ పద్దుపై దాదాపు 35 నిముషాలసేపు ప్రసంగించారు. విశాఖపట్నం ఆస్పత్రిలోవున్న లంచగొండితనాన్ని వైద్యశాఖలోవున్న కుళ్ళునూ ఆయన అనేక ఉదాహరణలతో దైటపెట్టారు.

మరి కొంతమంది సభ్యులు ప్రసంగించిన తర్వాత సభ రేపు 11 గంటలకు వాయిదా పడింది.

తూర్పు పశ్చిమ వర్తకాభివృద్ధికి రష్యా బ్రిటన్ల సంయుక్త ప్రకటన

యూరప్ ఆర్థికకమిటీ పునఃస్థాపనకుప్రయత్నం

జెనీవా, మార్చి 18

ఇక్కడ జరుగుతూన్న 'ఐ. రా. స. యూరప్ ఆర్థిక వ్యవహారాల ఉపసంఘం' సమావేశంలో తూర్పు - పశ్చిమ దేశాల మధ్య వర్తకాభివృద్ధి విషయమై సోవియట్, బ్రిటన్ ప్రతినిధులు నిన్న ప్రతిపాదించిన సంయుక్త తీర్మానాన్ని ఉపసంఘం నేడు 16 ఓట్లతో ఆమోదించింది. వ్యతిరేకంగా ఎవ్వరూ ఓటు చేయలేదు.

ఉభయ ప్రతినిధివర్గాలూ ప్రత్యేకంగా సమావేశం జరిపి, చర్చించి, ఈ తీర్మానాన్ని తయారుచేశారు.

సమావేశ ప్రారంభంలో సోవియట్ ప్రతినిధి పావెల్ కుమికిన్, బ్రిటిష్ ప్రతినిధి లార్డ్ రీడింగ్‌లు ప్రతిపాదించిన వేరువేరు తీర్మానాలమధ్య సమన్వయం కుదర్చడానికి ఉభయ ప్రతినిధివర్గాలు జరిపిన ప్రయత్నం ఫలితమే ఈ సంయుక్త ప్రతిపాదన.

బ్రిటన్, సోవియట్ ప్రతినిధివర్గాలు కలిసి సంయుక్త తీర్మానాన్ని ప్రతిపాదించడం ఇదివరకుఏసందర్భంలోనూ జరుగనివిషయం.

తూర్పు, పశ్చిమ దేశాలమధ్య వర్తకాభివృద్ధిని గురించి ఏప్రిల్ 20 వ తేదీని జెనీవాలో సమాలోచనలు జరుగనున్నాయి. అని జరిగిన తరువాత 'యూరప్ ఆర్థిక వ్యవహారాల కమిటీ'ని ఈ సంవత్సరంలోనే తిరిగి ప్రారంభించడం గురించి ఆయా ప్రభుత్వాలతో సంప్రతించి, జూన్ 30 వ తేదీలోగా వాటి అభిప్రాయాలను తెలుసుకోవలసిందిగా ఈ తీర్మానం ఆర్థిక వ్యవహారాల ఉపసంఘం కార్యదర్శిని ఆదేశిస్తూంది.

ఆ కమిటీని వెంటనే తిరిగి ప్రారంభించి, వివిధదేశాల మధ్య దీర్ఘకాల వర్తక ఒడంబడికలు కుదర్చాలనీ, పరస్పర వర్తకం మొదలయిన అంశాలపై సంచికలను ప్రచురించాలనీ మొదటి సోవియట్ ప్రతిపాదన కోరింది.

ఏప్రిల్ సమాలోచనల అనంతరమే ఈ విషయం గురించి ఆలోచించాలని బ్రిటిష్ ప్రతిపాదన.

ఇప్పటి ముసాయిదాలో, అంతకొంత ఖచ్చితమైన తేదీని నిర్ణయించడం జరిగింది.

ఆ కమిటీ తిరిగి ఎర్పడగానే ఈ దిగువ విషయాలను గురించి పరిశీలించాలని కూడా తీర్మానం నిర్ణయించింది.

1. విదేశాలతో వర్తకంపై ఆర్థిక రీత్యా ఉండే ప్రతిబంధకాలను తొలగించాలి.

2. ధరచెల్లించి సరుకులుకొనక్కొనేందుకు వివిధ దేశాల మధ్య దీర్ఘకాల వర్తక ఒడంబడికలు కుదర్చాలి.

3. వర్తక వ్యవహారాల నిపుణుల సమావేశాలను తరుచుగా జరిపించాలి.

4. వివిధదేశాల వర్తక ప్రతినిధి వర్గాలమధ్య పరస్పర సంప్రతింపులకు అవకాశం కలిగించాలి. వస్తు ప్రదర్శనోత్సవాలను జరపడం గురించి ఆలోచించాలి.

5 విదేశాలతో వర్తకానికి సంబంధించిన సమాచారాన్ని, లెక్కలను ప్రచురించేందుకు ఏర్పాట్లు చేయాలి.

కేరళ శాసనసభ్యునిపై హత్యకేసు రద్దు

త్రివేంద్రం, మార్చి 18

తిరువాన్కూర్ - కొచ్చిన్ అసెంబ్లీకి నూతనంగా ఎన్నికైన శ్రీ ఆర్. శంకరనారాయణ తంపిపై మోపబడిన "సూరనాడ్ కాన్స్టేబిల్ హత్య కేసు"ను ఉపసంహరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కోర్టులో ఈ విషయమై అర్జీ దాఖలు చేయబడుతుంది.

శ్రీ తంపి మూడు సంవత్సరాలుగా అజ్ఞాతవాసంలో వున్నారు. ఎన్నికలలో కమ్యూనిస్టు అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందారు.

బర్మాలోనుంచి తెప్పించే 9 లక్షల టన్నుల బియ్యంలో 5 లక్షల టన్నులు

దక్షిణదేశంలో నిల్వచేయబడుతాయట.

ఆంధ్ర రైతులపై అదనపు పన్నులు

లోక్‌పార్టీ కార్యవర్గ నిరసన

విజయవాడ, మార్చి 19

ఆంధ్ర ప్రభుత్వం రైతులపై అదనపు పన్నులను వేయతలపెట్టడం విచారకరమంటూ, వాటికివ్యతిరేకంగా ఆందోళన చేయాలసిందిగా కోరుతూ ఇక్కడ నిన్న సమావేశమైన ఆంధ్ర కృషీకార్ లోక్ పార్టీ కార్యవర్గం ఒక తీర్మానం చేసింది.

ఏప్రిల్ 5 వ తేదీన రాష్ట్రమంతటా అదనపు పన్నులను వ్యతిరేకించుతూ సభలు జరుపవలసిందిగా కార్యవర్గం పార్టీ కార్యకర్తలను ఆదేశించింది.

సమావేశానికి ఆచార్య రంగా అధ్యక్షత వహించారు.

ఏప్రిల్ నెలలో తెనాలిలో కృషీకార్ లోక్ పార్టీ రాజకీయ మహాసభను 15, 16, 17 తేదీల్లో జరపడానికి కార్యవర్గం నిర్ణయించింది.

విజయవాడ రేడియో

ఆంధ్ర, మద్రాసు, హైద్రాబాద్ రాష్ట్రాలలో వున్న ముక్కోటి ఆంధ్రులకు ఉపయోగకరంగా ఉండేటట్లు విజయవాడ రేడియో స్టేషన్ ట్రాన్సమిషన్ శక్తిని హెచ్చించ వలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ కార్యవర్గం మరొక తీర్మానం చేసింది.

ప్రస్తుతం మద్రాసు నుండి కార్యక్రమాలను, విజయవాడ రేడియో కేంద్రం ద్వారా ప్రసారం చేసే పద్ధతికి స్వస్తిచెప్పి విజయవాడ నుంచే వివిధ కార్యక్రమాలకు ఏర్పాటు చేయాలని కోరారు.

శాసన సభ్యుల బసముందు సాయుధ పోలీసుల కాపలా

ఆంధ్ర శాసనసభలో వాయిదా తీర్మానం : స్పీకరు తిరస్కృతి

కర్నూలు, మార్చి 19

శాసనసభ్యుల బసముందు సాయుధ పోలీసులు కాపలా కాస్తున్నారని, ఆవిషయాన్ని చర్చించడానికి సభా కార్యక్రమాన్ని వాయిదా వేయాలని శ్రీ సి. వి. కె. రావుగారు నేడు ఆంధ్ర శాసనసభలో ప్రతిపాదించిన తీర్మానాన్ని స్పీకర్ శ్రీ నల్లపాటి వెంకటరామయ్యగారు త్రోసిపుచ్చారు.

ఒక శాసనసభ్యుడుతనకుటుంబంతో సహా వుంటూన్న డేరామందుసాయుధ పోలీసులు పహరా ఇస్తున్నారని ఇది చాలా అసంగతమని శ్రీ సి. వి. కె. రావుగారన్నారు.

శ్రీ టి. నాగభూషణంగారు (కాంగ్రెసు) మాట్లాడుతూ నిన్న సాయంత్రం రెండు మూడు వందలమంది రైతులువచ్చారని వారు ఆశాసన సభ్యునితో మాటాడారని, వారంతా అక్కడ చేరడం శాంతికి భంగకరం కాగలదన్న వుద్దేశంతో అక్కడకుపోలీసులు వెళ్ళారనీ, అందులో తప్పేమీలేదని వాదించారు.

శ్రీ సి. వి. కె. రావు : మాతో మాట్లాడడానికి రోజూ చాలా మంది వస్తూ వుంటారు. నిన్నటి రోజున అదనంగా కొద్దిమంది వచ్చి వుండవచ్చును. అంతే మాత్రాన ఈ సాయుధ పోలీసులు తయారవడం ఎందుకు ?

శ్రీ నాగిరెడ్డి : నాగభూషణంగారు అధూత కల్పనలు చేసి మాట్లాడుతున్నారు. శాసన సభ్యుల హాస్టలుకు వచ్చినవారంతా నావారు. నాకోసం వచ్చారు. ప్రజలతో సంబంధంలేని నాగభూషణంగారికోసం ఎవరూ రాకపోవచ్చును. కాని నా నియోజకవర్గ ప్రజలు నావద్దకువస్తారు. వారిని లోనికిరాకుండా ఆపడానికి వీలులేదు.

స్పీకరు శ్రీ వెంకట్రామయ్యగారు తీర్మానాన్ని త్రోసివేస్తూ ఇది సభ్యులహక్కులకు సంబంధించిన విషయం కాని, వాయిదాతీర్మానం కాదన్నారు.

శ్రీ సి. వి. కె. రావు: ఆలాగయితే దీన్ని హక్కుల తీర్మాన రూపంలో ప్రవేశ పెడితే బాగుంటుందని మీరు సలహా ఇస్తున్నట్లు మేం భావించవచ్చునా ?

స్పీకరు ఆ ప్రశ్నకు నవ్వి ఊరుకున్నారు.

శాసనసభ్యుల హాస్టలులో సుమారు రెండువందల మంది రైతు కూలీలు వున్నారని హాస్టలు వార్డెను తనతో చెప్పగా, ఏ విధమైన చర్యా తీసుకొనవలసిన అవసరం లేదని తాను వార్డెనుకు చెప్పినట్లు శ్రీ వెంకటరామయ్యగారు వెల్లడించారు. (వి. వి.)

డల్లెస్ ఆరోపణలు

'ప్రవదా' విమర్శ

మాస్కో, మార్చి 18

కొరియా, ఇండోచైనా సమస్యలపై ఏప్రిల్ 26 న జెనీవాలో జరుగనున్న సమావేశాన్ని సోవియటు వాయిదా వేయించాలనుకుంటున్నదని డల్లెస్ మొన్న చేసిన ఆరోపణను ఖండిస్తూ, "తాను తలపెడుతూన్న పన్నాగాలను కప్పిపుచ్చుకోడానికే అతనలా అన్నాడ"ని సోవియటు కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'ప్రవదా' నేడు విమర్శించింది.

డల్లెస్ మొన్న నా ఆరోపణచేస్తూ సోవియటు, బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు దేశాలతోపాటు చైనా కూడా జెనీవా సమావేశ నిర్వాహకా హోదాను కోరిందనీ, ఆసమస్యపై సోవియటు, చైనాలమధ్య తగాదా వచ్చిందనీ, ఆలస్యానికిఇదేకారణమనీడోకాగానంసాగించాడు. పశ్చిమ రాజ్యాల వర్గాలు కొన్ని ఈవిషయాన్ని ప్రచారం చేయడానికి కూడా పూనుకున్నారు.

జెనీవా సమావేశం వెనుకటి నానాజాతి సమితి భవనంలో, మొదలు అనుకున్నట్లు ఏప్రిల్ 26 వ తేదీనే జరగాలని సోవియటు నిన్నను అధికారప్రకటన చేస్తూ, చైనా ప్రభుత్వం కూడా ఇందుకు సమ్మతించిందని స్పష్టంగా పేర్కొనడంతో ఈ ప్రచారకులు నోరు మూసుకోవలసి వచ్చింది.

ముస్లింలీగ్ పత్రిక సంపాదకీయంలో ఇలా రాసింది.

"నిజం చెప్పాలంటే, తూర్పు పాకిస్తాన్‌లో ముస్లింలీగ్‌కు పట్టనందుతో మాకేమీ ఆశ్చర్యం కలిగించలేదు. ఇతర ప్రాంతాల్లోకూడా అలాగే జరిగినా మాకు ఆశ్చర్యం కలగదు. ఇది అయిదేళ్ళుగా లీగ్ విధ్వంసం ప్రారంభమయింది. ఏనాడో ఒకనాడది శిఖరంగా తప్పదని ఇదివరకే ప్రకటించాము."

మూడువారాలలో డీలిమిటేషన్ కమిషన్ సూచనల ప్రచురణ

ఫిర్కాలను విభజించకుండా నియోజకవర్గాలను ఏర్పరచాలని నిర్ణయం

కర్నూలు, మార్చి 19

ఆంధ్రరాష్ట్రంలో పార్లమెంటు శాసనసభల స్థానాలపై కేంద్ర డీలిమిటేషన్ కమిషన్‌వారుచేసిన నిర్ణయాలు మూడు వారాలలో ప్రచురింపబడగలవని తెలుస్తోంది.

ఈ కమిషన్ సభ్యులు నేడిక్కడ ఆంధ్రమంత్రివర్గం సమావేశాలు జరిపే గదిలో సభకూడి చర్చలు జరిపారు. శ్రీ చంద్రశేఖరయ్య, శ్రీ పి. కె. కాల్, శ్రీ సుకుమార్ సేన్ ఈ సమావేశానికి ఢిల్లీనుంచి వచ్చారు.

వీరుకాక ఆంధ్ర సభ్యులు శ్రీ కడియాల గోపాలరావు, శ్రీ టి. విశ్వనాథరెడ్డి (పార్లమెంటు సభ్యులు) శ్రీ తిరిమెల నాగిరెడ్డి, టి. యస్. వెంకటసుబ్బారెడ్డి, శ్రీ చెంచు రామానాయుడు, టి. గంగయ్యనాయుడు గార్లు (శాసనసభ్యులు) కూడా సమావేశానికి హాజరయారు. మరొకసభ్యుడు శ్రీ లంకసుందరంగారు రాలేకపోయారు.

ఆంధ్ర ఎన్నికల అధికారి శ్రీ సి. నరసింహంగారు కూడా సమావేశంలో పాల్గొన్నారు.

వీరు శ్రీకాకుళం, విశాఖపట్నం, ఉభయగోదావరులు, కృష్ణాజిల్లాలకు శాసనసభ పార్లమెంటు నియోజకవర్గాలను నిర్ణయిస్తూ చేసిన ప్రతిపాదనల ముసాయిదాను చర్చించి దాన్ని ఆమోదించినట్లు తెలుస్తోంది.

కమిషన్‌వారు, నేడూ రేపూ సమావేశాలు జరుపుతారు.

నియోజకవర్గ జనాభా

శాసనసభ నియోజకవర్గాలో జనాభా కనిష్టపరిమితి 90 వేలు అనీ, గరిష్ట పరిమితి లక్షా ఇరువది వేలుండాలని కమిషన్‌వారు నిర్ణయించారు. ఒక నియోజకవర్గంలో ఒక ఫిర్కాఅంతటినూ చేర్చాలి కాని నియోజకవర్గ నిర్ణయం చేసేటప్పుడు ఫిర్కాలను విభజించరాదనికూడా వీరు నిర్ణయించినట్లు తెలుస్తోంది.

మొత్తంమీద నియోజకవర్గాల ప్రతిపాదనలలో కమిషన్‌వారు కొద్దికొద్ది మార్పులుమాత్రమే చేశారు. కాని పెద్ద మార్పులేమీ చేయలేదనికూడా తెలియవస్తోంది. వీరి అభిప్రాయం ఇక మూడు వారాలలో ప్రజాభిప్రాయంకోసం ప్రకటితం కాగలదట.

ఇక ప్రజాభిప్రాయాన్ని సేకరించేటప్పుడే ఆంధ్రప్రభుత్వ ప్రతిపాదనలను కూడా వీరు సమాలోచించడానికి నిర్ణయించారు. (వి. వి.)

తూర్పు బెంగాల్‌లో ఐక్యసంఘటన విజయం

(1 వ పేజీ తరువాయి)

సూచిస్తున్నారని చాల సార్లు హెచ్చరించాము.

"ఈ నాయకత్వం తమ స్వార్థాన్నే ఇంకా అంటిపెట్టుకొని, తమ వ్యక్తిగత ముఠా తగాదాల కోసం లీగ్‌ని ఉపయోగించుకోవడం మానుకోకపోతే, త్వరలోనే తూర్పు పాకిస్తాన్‌లో జరిగినదే పశ్చిమ పాకిస్తాన్‌లోకూడా జరిగి తీరుతుంది."

సుహ్రావర్దిని గురించి రాస్తూ, "పాకిస్తాన్ కోసం ఆయన చేసినకృషి, ఇప్పుడు కేంద్ర మంత్రివర్గంలో కూర్చున్న వారందరి ఉమ్మడి కృషికన్న ఎన్నో రెట్లు అధికం" అన్నది.

టైమ్సు ఆఫ్ కరాచీ అనే మరొక

ఆంధ్ర వ్యాయామ కళాశాల

నిర్వహణభారం వహించే ఉద్దేశం తమకు లేదని విద్యామంత్రి ప్రకటన

[విశాలాంధ్ర విలేఖరి]

కర్నూలు, మార్చి 19

విజయవాడలోని ఆంధ్ర వ్యాయామ కళాశాలను తీసుకొనే వుద్దేశం ప్రభుత్వానికి లేదని విద్యామంత్రి శ్రీ బలుసు ప్రభాకర పట్టాభిరామారావుగారు నేడు ఆంధ్రశాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించారు.

ఆంధ్ర వ్యాయామ కళాశాల నిర్వహణ బాధ్యతను తీసుకొనే వుద్దేశం ప్రభుత్వానికున్నదా అన్న ప్రశ్నకు జవాబుగా మంత్రి పై సమాధానం ఇచ్చారు

వ్యాయామ కళాశాలవారు 50 వేల రూపాయిల గ్రాంటుకోసం అర్థించారని, ప్రభుత్వం 20 వేలు మాత్రమే మంజూరు చేసిందని ఆయన అన్నారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డిగారడిగిన ఒక ఉప ప్రశ్నకు సమాధానం ఇస్తూ అవసరమనితోస్తే ప్రభుత్వం ప్రత్యేక వ్యాయామ కళాశాలను నెలకొల్పుతుందే కాని విజయవాడ కళాశాలను మాత్రం తీసుకొనదని మంత్రి పట్టాభిరామారావుగారన్నారు. విజయవాడ కళాశాల పరిస్థితులను పరిశీలించిన విద్యాశాఖ డైరెక్టరు ఆ కళాశాల విషయంలో సదభిప్రాయం వెలిపుచ్చలేదని ఆయన అన్నారు. అంద